నవతెలంగాణ
మెదక్
1
బుధవారం | 02 ఏప్రిల్ 2025 | www.navatelangana.com

నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పటాన్ చెరులో లాంఛనంగా ప్రారంభం



నవతెలంగాణ-పటాన్‌చెరు

నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, నిరుపేదల కోసం రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం అందించడం అభినందనీయమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని నాయికోటి బస్తి రేషన్ దుకాణంలో లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జీఎంఆర్ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారుల కోసం ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ బియ్యాన్ని బహిరంగ మార్కెట్లో విక్రయించకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకోసం లబ్ధిదారులు, రేషన్ డీలర్లు ప్రభుత్వానికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ రంగారావు, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ డైరక్టర్‌ను కలిసిన పల్లె సంజీవయ్య

నవతెలంగాణ-సంగారెడ్డి



జోగిపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పల్లె సంజీవయ్యపై, కుమారుడు క్రాంతిపై, వారి సోదరులు బాలయ్యపై హత్యాయత్నం చేసిన వెంకట మురళీకృష్ణపై ఇప్పటివరకు ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం వారిని అరెస్టు చేయకపోవడంతో మంగళవారం జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్‌ని హైదరాబాద్ ఆఫీస్‌లో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాధితులు పల్లె సంజీయ్య, తెలంగాణ అంబేద్కర్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్, జిల్లా నాయకులు వీరిశెట్టి, ఇబ్రహీం, దాసరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు. సునీల్ కుమార్ బాబు స్పందిస్తు వెంటనే సంగారెడ్డి జిల్లా ఎస్పీ తో మాట్లాడుతూ.. పీఓపీ యాక్ట్ ఎందుకు పెట్టలేరని అడిగి, తక్షణమే పీఓపీ యాక్ట్ పెట్టి వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఆదేశించారు.

జొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మనూర్

పండించిన జొన్న పంటను అమ్ముకోవడానికి మండలాల్లో జొన్నల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని మండల పరిదిలోని గ్రామల రైతులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా మంగళవారం రైతులు మాట్లాడుతూ.. నాగల్గిద్దా, మనూర్ మండలాల పరధిలోని గ్రామాల్లో ఈ ఏడాది నీళ్ల జొన్నల సాగు పెరిగిందని తెలిపారు. రాత్రి, పగలు కష్టపడి మేము పండించిన పంటలను బయట దళారులు దోచుకుంటున్నారన్నారు. అందుకే ప్రభుత్వం తొందరగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే రైతులకు లాభం కల్గుతుందన్నారు. రాసులు అయిన తర్వత కూడా పంటను ప్రభుత్వం కొనుగోలు చేయకపోతే వ్యాపారులకు అమ్మకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిసారి మేము అందరం పంట అమ్మిన తరువాత కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా ముదస్తుగా ఏర్పాటు చేయాలని కోరారు. వెంటనే ప్రభుత్వం స్పదించి త్వరలో జొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులకు ఆదుకోవాలని ఇరు మండలాల రైతులు కోరారు.

ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటా: ఎమ్మెల్యే

నవతెలంగాణ-సంగారెడ్డి



ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నియోజకవర్గంలోని పలు సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. ఆ వినతులకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సవదానంగా వారి సమస్యలు విని పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. అధికారం ఉన్న లేకున్నా సంగారెడ్డి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నానని తెలిపారు.

లబ్ధిదారులందరికీ సన్న బియ్యం పంపిణీ

- టీజీఐఐసీ చైర్మెన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి

నవతెలంగాణ-సదాశివపేట



ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని, ఈ సన్న బియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టీజీఐసీసీ చైర్మెన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి తెలిపారు. సదాశివపేట పట్టణ కేంద్రంలోని 19 వార్డులోని 50వ షాపులో సన్న బియ్యం కార్యక్రమాన్ని తహసీల్దార్ సరస్వతితో కలిసి మంగళవారం ప్రారంభించారు. మండల పరిధిలోని ఇశ్రితాబాద్, ఆరూర్ గ్రామంలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకం, 200 యూనిట్లు ఉచిత కరెంటు, సన్నవడ్ల కు రూ.500లు, రూ.500లకు గ్యాస్, ఇలాంటి ఎన్నో ఆకర్షణ ఏమైనా పథకాలతో పాటు ఇప్పుడు పేదలకు సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. దీని ద్వారా పేద ప్రజలకు మేలు కల్గుతుందన్నారు. అర్హులైన పేదప్రజలకు ప్రభుత్వం నేరుగా అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మెన్ గాడిల రామ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ సడాకుల కుమార్, తహసీల్దార్ సరస్వతి, డిప్యూటీ తహసీల్దారు వీరేశం, మాజీ కౌన్సిలర్లు నాగరాజు గౌడ్, పిల్లోడి విశ్వనాథం, గుండు రవి, పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మండలాధ్యక్షుడు చాట్ల సిద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

దశలవారీగా హామీలన్నీ అమలుపరుస్తున్నాం..

- సెట్విన్ చైర్మెన్ గిరిధర్ రెడ్డి

నవతెలంగాణ-జహీరాబాద్



ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చినటువంటి హామీలను దశలవారీగా నెరవేరుస్తునారని సెట్విన్ చైర్మెన్ గిరిధర్ రెడ్డి అన్నారు. మంగళవారం జహీరాబాద్ పట్టణంలోని మూసానగర్‌లో గల రేషన్ దుకాణం నెంబర్ 51లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చడం జరుగుతుందని అన్నారు. బుధవారం నుంచి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కూడా సన్నబియ్యం పంపిణీ జరుగుతుందన్నారు. నిరుపేద ప్రజలు కూడా అందరితో సమానంగా సన్న బియ్యం తినాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. తహసీల్దార్ రవీందర్ మాట్లాడుతూ.. జహీరాబాద్ మండలంలో అన్ని గ్రామాల్లో కూడా సన్నబియాన్ని పంపిణీ చేసేందుకు అన్ని విధానాల చర్యలు చేపట్టామన్నారు. ఎక్కడైనా ఏమైనా ఇబ్బందులు ఉంటే నేరుగా తమ సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాజీ ఉపాధ్యక్షులు రాములు కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు నర్సింలు , నరసింహారెడ్డి, న్యాయవాదులు జుబేర్ అహ్మద్, గోపాల్, మహమ్మద్ బర్కత్, సుభాష్ రెడ్డి, మల్లారెడ్డి, రేషన్ డీలర్ మహమ్మద్ జమీల్, డిప్యూటీ తహసిల్దార్ల పవన్, బసవరాజ్, తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూ భూములు అమ్మొద్దు

- ప్రజాసంఘాల నాయకుల అరెస్ట్..
- రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్



సెంట్రల్ యూనివర్సిటీ లో 400 ఎకరాల భూముల వేలం పాటను ఆపాలని విద్యార్థుల మీద అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తి వేయాలని సోమవారం ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, కేవీపీఎస్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్‌లో సువర్ణ థియేటర్ వద్ద ప్రభుత్వ బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి మైపాల్, కేవీపీఎస్ నాయకులు గణపతిలు మాట్లాడుతూ..హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూములను రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా వేలం వేస్తూ సోమవారం అర్ధ రాత్రి యూనివర్సిటీలో వందల బుల్డోజార్స్ పెట్టి చెట్లు పొదలు తీసేస్తున్న క్రమంలో జంతువులు అరవడంతో విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులు జంతువుల అరుపులు విని బుల్డోజర్లను అడ్డుకోవడం జరిగిందని, మహిళ విద్యార్థులు అని కూడా చూడకుండా అక్రమంగా అరెస్టులు చేసి కేసులు పెట్టి నిర్బంధం పెట్టడం జరిగిందన్నారు.. విద్యార్థులపై నిర్బంధాన్ని సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలంపాటను ప్రభుత్వం ఆపాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తూ రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేసి ప్రభుత్వాన్ని గద్దే దింపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రమేష్, శ్రీనివాస్, రాఘు, ప్రవీణ్ తదితరులున్నారు.

వద్దు వద్దు కంపు యార్డ్ మాకొద్దు

- పాలకులారా ఎత్తివేయండి

నవతెలంగాణ-గుమ్మడిదల



వ్యవసాయ అనుబంధ పంటలకు హాని కలిగించే డంపింగ్ యార్డ్‌ను ఎత్తివేసేంతవరకు పోరాటం ఆగదని దీక్షలో పాల్గొన్నా వారు అన్నారు. ఈ రిలే నిరహార దీక్ష మంగళవారం 56వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాటడుతూ.. 56 రోజులుగా రిలే నిరహార దీక్ష కొనసాగిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం దిగి రాకపోవడం బాధకరమాన్నారు. దీంతో మండల జేఏసీ జిల్లా ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో త్వరలోనే నిరవధిక నిరాహార దీక్షలను ఉవ్వెత్తున ఎగిసిపడేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చే విధంగా పోరాటానికి సిద్ధమవుతున్నామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సమాలోచన చేసి గుమ్మడిదల మండలం నల్లవల్లి పంచాయతీ పరిధిలోని ప్యారా నగర్ పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్నటువంటి డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మా అటవీ ప్రాంతంలో ఉన్నటువంటి రాంకీ సంస్థ సిబ్బందిని ఈ ప్రాంతం నుంచి పంపించే అంతవరకు చూడవద్దని హెచ్చరించారు. ఈ ప్రాంత ప్రయోజనాలు, రైతుల మనోభావాలు దెబ్బతీసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని మా సామరస్యాన్ని చేతగానితనంగా తీసుకోవద్దని సూచించారు. వెంటనే ప్రభుత్వం దిగివచ్చి ఏర్పాటు చేస్తున్నటువంటి డంపింగ్ యార్డ్‌ను తొలగిస్తున్నట్లు ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.



'రాజీవ్ యువ వికాసం'కు... రేషన్ కార్డు ధృవ పత్రాల తిప్పలు

- కుల, ఆదాయ సర్టిఫికెట్స్ జారీలో జాప్యం
- డిప్యూటీ సీఎం ఆదేశించినా ఆలస్యమే
- ఆందోళనలో రేషన్‌కార్డు లేనివాళ్లు
- బ్యాంకు కాన్సెంట్ ఇవ్వకపోతే రుణం రాదంటే ఎలా
- షరతుల్లేకుండానే రుణాలివ్వాలి: ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం గడువు పొడగించింది. అయితే దరఖాస్తు చేసేందుకు అవసరమైన కొన్ని ధృవ పత్రాల కోసం తిప్పలు పడాల్సి వస్తుంది. వరుస సెలవులు రావడం, రెవెన్యూ అధికారులు ఇతర పనుల్లో బిజీగా ఉంటుండడం వల్ల కుల, ఆదాయ సర్టిఫికెట్స్ జారీలో ఆలస్యమవుతోంది. మీ సేవా కేంద్రాల్లోనూ బారులు తీరి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి వస్తుంది. రేషన్‌కార్డు లేని వాళ్లు లక్షల్లో ఉన్నారు. వారంతా తమకు రుణాలిస్తారా...? ఇవ్వరా..? అనే ఆందోళనలో ఉన్నారు. దరఖాస్తు చేసుకున్నా బ్యాంకు కాన్సెంట్ ఇవ్వకపోతే రుణం మంజూరయ్యే అవకాశంలేదని చెబుతుండడంతో చాలా మంది నిరుత్సాహ పడుతున్నారు. డిపాజిట్లు, ఆస్తుల్ని ష్యూరిటీగా అడగకుండానే రుణాలివ్వాలని సామాజిక సంఘాలు కోరుతున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల ద్వారా స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసేందుకు రాజీవ్ యువ వికాసం పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించింది. తొలుత ఈ నెల 5 వరకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు ప్రకటించిన ప్రభుత్వం ఇటీవల 14 వరకు పొడగించింది. గడువు పెంచడం వల్ల ఎక్కువ మంది దరఖాస్తు చేసుకునేందుకు ఉపయోగపడనుంది. అయితే దరఖాస్తు వెంట జత పర్చాల్సిన వివిధ రకాల ధృవ పత్రాల విషయంలో తిప్పలు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా కులం, ఆదాయ ధృవీకరణ పత్రాల కోసం మీ సేవా కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. రేషన్‌ఖార్డు ఉండాలని మార్గదర్శకాల్లో పేర్కొనడంతో కార్డుల్లేని వాళ్లంతా ఆందోళన చెందుతున్నారు. సర్టిఫికేట్లు చేతికందకపోవడంతో సకాలంలో దరఖాస్తు చేసుకోలేకపోతున్నారు.

సర్టిఫికెట్స్ కోసం తిప్పలు

రాష్ట్ర వ్యాప్తంగా 6 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో చేపట్టిన పథకం అమలు కోసం మాత్రం సరిపడ సమయం ఇవ్వలేదు. దరఖాస్తు చేసుకునేందుకు హడావుడిగా ఏప్రిల్ 5 వరకు గడువు విధించడంతో నిరుద్యోగులు తీవ్ర ఆందోళనకు గురై మీ-సేవా కేంద్రాలు, తహశీల్దార్ కార్యాలయాల చుట్టు పరుగులు పెడుతున్నారు. ఇటీవల గడువు పెంచినప్పటికీ సర్టిఫికెట్ల జారీలో మాత్రం వేగం పెరగలేదు. రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కనే నేరుగా జిల్లా కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎక్కువ మంది దరఖాస్తు చేసుకునేందుకు వీలుగా ఆయా ధృవ పత్రాలను వెనువెంటనే జారీ చేయాలని కూడా ఆయన ఆదేశించారు. మూడు జిల్లాల కలెక్టర్లు కూడా ధృవ పత్రాల జారీని వేగవంతం చేయాలని చెప్పారు. అయినా రెవెన్యూ శాఖలో దరఖాస్తుల జారీకి సంబంధించి ప్రత్యేక విభాగం లేకపోవడంతో తీవ్ర ఆలస్యమవుతుంది. పండగల కారణంగా వరుస సెలవులొచ్చాయి. కుల ధృవీకరణ పత్రం జారీ చేయాలంటే క్షేత్ర స్థాయిలో పరిశీలించేందుకు వీఆర్ఎ, వీఆర్ఓ సిబ్బంది లేరు. పంచాయతీ కార్యదర్శి ఉన్నా అయా సామాజిక వర్గాలకు సంబంధించిన సమాచారం వారి దగ్గర ఉండదు. ఇటీవల కుల గణన కూడా చేశారు. బీసీల్లోని ఉప కులాలు, ఎస్సీల్లోని ఉప కులాలున్నాయి. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరిగినందున కుల ధృవీకరణ పత్రాల విషయంలో అధికారులు ఒకటికి రెండు సార్లు క్షేత్ర స్థాయి విచారణ జరిపి ధృవీకరించాల్సి వస్తుందని పలువురు రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. కుల సర్టిఫికెట్ విషయలోనూ ఆదాయం విషయంలోనూ పరిశీలన చేయలేకపోతున్నామంటున్నారు. రేషన్‌కార్డు తప్పని సరిగా ఉండాలని పథకంలోని మార్గదర్శకాల్లో ప్రభుత్వం పేర్కొంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో లక్షలాది మంది నిరుద్యోగులకు రేషన్‌కార్డుల్లేవు. పదేళ్ల నుంచి కార్డుల మంజూరీ లేనందున పెళ్లిళ్లు అయిన తర్వాత అత్తవారింట్లో రేషన్‌కార్డులో పేర్లు ఎక్కించలేదు. అమ్మవారింట్లో ఉన్నా ఆ గ్రామం వేరు కావడంతో ఉపయోగించుకునే వీల్లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

షరతుల్లేకుండా బ్యాంక్ రుణాలివ్వాలనే డిమాండ్

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లు, ఫెడరేషన్ల ద్వారా మంజూరు చేసే సబ్సిడీ రుణాలను బ్యాంకు కాన్సెంట్‌తో కాకుండా నేరుగా మంజూరు చేయాలనే డిమాండ్ వస్తుంది. గతంలో వివిధ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకాల కోసం బ్యాంకు నుండి కాన్సెంట్ ఇచ్చిన వాళ్లకు మాత్రమే రుణాలు మంజూరు చేశారు. సబ్సిడీ అమౌంట్ ఆలస్యంగా బ్యాంకుల్లో జమ చేసినందున బ్యాంకర్లు లబ్ధిదారులకు రుణాలివ్వడానికి ముందుకు రాలేదు. ఏవైన ఆస్తులు, డిపాజిట్లు, బంగారం వంటి ష్యూరిటీగా పెట్టిన వాళ్లకు మాత్రమే సబ్సిడీ రుణాలిచ్చారు. అధికార పార్టీ లీడర్లు, ప్రజా ప్రతినిధులు సూచించిన వాళ్లకు మాత్రమే మంజూరు చేసేది. ఇప్పుడు కూడా బ్యాంక్ కాన్సెంట్ ఉంటే తప్ప రాజీవ్ యువ వికాసం కింద రుణాలు మంజూరు అయ్యే పరిస్థితి ఉండదంటున్నారు. ప్రభుత్వం రూ.50 వేలలోపు విలువ చేసే యూనిట్‌కు 100 శాతం సబ్సిడీ వస్తుంది. లక్షలోపు యూనిట్‌కు 90 శాతం సబ్సిడీ, 2 లక్షల యూనిట్‌కు 80 శాతం సబ్సిడీ, 4 లక్షల విలువ చేసే యూనిట్‌కు 70 శాతం సబ్సిడీ వర్తిస్తుందని ప్రభుత్వం చెబుతోంది. బ్యాంకు కేవలం కొద్దిపాటి రుణమే ఇవ్వాల్సి ఉటుంది. అందుకే నిరుద్యోగులకు ఎలాంటి షరతులు పెట్టకుండా ఆస్తుల్ని ష్యూరిటీగా ఆడగకుండా అర్హులైన నిరుద్యోగులకు రుణాలు మంజూరు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దాపురం అశోక్, వృత్తిదారుల సంఘం జిల్లా కన్వినర్ రమేష్ గౌడ్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్‌తో పాటు గిరిజన సంఘాలు, అంబేద్కర్ సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

మీ సేవా కేంద్రాల వద్ద పడిగాపులు

రాజీవ్ యువ వికాసం పథకం కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగులు పడిగాపులు కాస్తున్నారు. పథకం కోసం https//tgobmmsnew.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు మీ సేవా కేంద్రాల వద్ద బారులు తీరుతున్నారు. దరఖాస్తు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసిన తర్వాత ఫారాన్ని తీసుకెళ్లి ఎంపీడీఓ, మున్సిపాలిటీ కార్యాలయాల్లోని ప్రజా పాలన కేంద్రాల్లో అందజేయాల్సి వస్తుంది. మీసేవా కేంద్రాల్లో ఒక ఫాం దరఖాస్తు చేస్తే రూ.45 మాత్రమే చార్జీ తీసుకోవాలి. కానీ..! వంద నుంచి ఇష్టమొచ్చినంత వసూలు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మీసేవా కేంద్రాల్లేనందున మండల, మున్సిపల్ కేంద్రాలకెళ్లి రోజంతా ఉండి దరఖాస్తు చేసుకోవాల్సి వస్తుందని పలువురు నిరుద్యోగులు పేర్కొంటున్నారు.

వరిధాన్యం దళారులకు విక్రయించొద్దు

- అదనంగా తూకం వేస్తే చర్యలు
- 8 వేల కేంద్రాలతో ధాన్యం కొనుగోలు
- అర్హులకే ఇందిరమ్మ ఇల్లు
- సమైక్య సంఘాల ద్వారా 600 ఆర్టిసి బస్సులు
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్



రైతులు పచ్చి వడ్ల పేరుతో పొలాల వద్ద వరి ధాన్యాన్ని దళారులకు విక్రయిస్తున్నారని.. అలా కాకుండా వడ్లను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. హుస్నాబాద్ మండలంలోని పోతారం(ఎస్) గ్రామంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. వరి ధాన్యం తేమ శాతంను పరిశీలించి.. హమాలీలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతులకు భవిష్యత్తులో ఇంకా అనేక ప్రయోజనాలు వచ్చేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుం దన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పండించిన వరిధాన్యం కొనుగోలు చేయడా నికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 8 వేల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేసుకున్నామన్నారు. వడ్ల తూకంలో ఎక్కడైన అదనంగా తూకం వేస్తే చర్యలు ఉంటాయన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామన్నారు. అగ్రికల్చరల్ పనిముట్లను మండల సమైక్యాల ద్వారా రైతులకు అందేలా చేస్తున్నామన్నారు. అనేక కార్యక్రమాల్లో మహిళలు ముందు ఉంటున్నారన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్లు, సమైక్య సంఘాల ద్వారా 600 ఆర్టిసి బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీ తీసుకుంటుందన్నారు. మహిళా సంఘాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడానికి పావలా వడ్డీని ప్రభుత్వమే జమ చేస్తూ మహిళలను భాగస్వామిలని చేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే గ్రామాల్లో జరుగుతుందని అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు వస్తాయన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు కాలువలు త్వరగా పూర్తిచేసి పంటలకు నీళ్లు అందిస్తామని రైతులకు ఇబ్బంది అయినా అందరూ సహకరించాలని కోరారు. త్వరలోనే నీళ్లు తీసుకువచ్చే బాధ్యత తమదన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మను చౌదరి, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మెన్ లింగమూర్తి, అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మెన్ తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, మార్కెట్ వైస్ చైర్మెన్ బంక చందు ఇతర నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఏడు లక్షల కోట్ల అప్పులున్నా.. హామీల అమలు : మంత్రి

రాష్ట్రంలో గత ప్రభుత్వం చేసిన ఏడు లక్షల కోట్ల అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ, కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు, హామీలన్నీ నెరవేరుస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్‌లోని బుడగ జంగాల కాలనీలో పౌరసరఫరాల శాఖ తెలంగాణ ప్రభుత్వం ద్వారా తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మంత్రి ప్రారంభించారు. దేశంలో ఏక్కడ లేని వధంగా ప్రజాపాలన ప్రభుత్వంలో అందరికీ ఆహార భద్రత కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న మహిళలకు సన్న బియ్యం పంపిణీ జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 17263 చౌక ధరల దుకాణాల్లో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించామన్నారు. గతంలో దొడ్డబియ్యం ఇస్తే ఇంటికి చేరేది కాదని నేడు సన్న బియ్యంతో ప్రజలంతా సంతోషంగా ఉంటారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 కి గ్యాస్ ,ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు, రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ పూర్తి చేశామన్నారు. గురుకుల హాస్టల్ 40 శాతం మెస్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచామన్నారు. సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి , హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మార్కెట్ వైస్ చైర్మన్ బంకచందు, ఆర్డిఓ రామ్మూర్తి, తహసిల్దార్ రవీందర్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వర్గానికి రాజిరెడ్డి సేవ చిరస్మరణీయం



- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

నవతెలంగాణ-జహీరాబాద్

మహీంద్రా అండ్ మహీంద్రా పరిశ్రమలో రాజిరెడ్డి గత 37 ఏండ్లుగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందడం ఎంతో హర్షించదగ్గ విషయమని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. మహేంద్ర పరిశ్రమలో సీఐటీయూ యూనియన్ స్థాపించి తరచుగా గెలుపొందుతూ కార్మికులకు కావలసినటువంటి సౌకర్యాలను కల్పిస్తూ యూనియన్ అధ్యక్షులు పి.రాజిరెడ్డి చేసినటువంటి సేవలు మరువలేనివన్నారు. ఆయన సారథ్యంలో మహేంద్ర అండ్ మహేంద్ర చరిత్రలో తిరగరాసి బొంబాయి బోనస్‌తో పాటు గతంలో ఉన్న యూనియన్లు తాకట్టు పెట్టినా అనేక కార్మిక సౌకర్యాలను యజమాన్యంతో పోరాడి సాధించి ఘనత రాజిరెడ్డికి దక్కుతుందన్నారు. ఆయన పదవీ విరమణ పరిశ్రమలో పనికి మాత్రమేనని అన్నారు. కార్మికులకు సేవలు అందించేందుకు ఇకనుంచి ఫుల్ టైంగా విధులు నిర్వహిస్తూ తమకు ఉన్న అనుభవాన్ని కార్మిక నాయకులందరికీ షేర్ చేస్తూ మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయనను పూలమాల శాలువాలతో కార్మికులు, జిల్లాలోని సీపీఐ(ఎం), సీఐటీయూ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం, జయరాజ్, వివిధ పరిశ్రమల అధ్యక్ష కార్యదర్శులు పాండురంగారెడ్డి, మాణిక్యం, సాయిలు, బాగారెడ్డి, కనకారెడ్డి, మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని వెంటనే ఆపాలి

- విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి, జైల్లో ఉన్నవారిని విడుదల చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

నవతెలంగాణ-సంగారెడ్డి

హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని వెంటనే ఆపాలని, విద్యార్థుల మీద, ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని, హెచ్‌సీయూ భూముల రక్షణ కోసం పోరాడిన వారిని ప్రభుత్వం అరెస్టులు చేసి జైల్లో వేయడం సరికాదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. మంగళవారం భూముల అమ్మకాన్ని ఆపాలని, అక్రమ అరెస్టులను ఖండిస్తూ సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. హెచ్‌సీయూ గేటు ముందు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా పార్టీ నాయకత్వాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. ఈ అరెస్టులను అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్ముకోవడమెట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారన్నారు. ఉన్నట్టుండి సోమవారం పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని , ప్రభుత్వం ఎంపిక



చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని పైగా మరోసారి అందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం ఇది అభ్యంతరకరం, అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్దరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించకోవాలని, తక్షణం అరెస్టు చేసిన విద్యార్థులను, సిపిఎం నాయకత్వాన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.మల్లేశం, రాజయ్య, మానిక్, నర్సింలు, కృష్ణ, మహేశ్, అర్జున్, దత్తు తదితరులు పాల్గొన్నారు

ఫార్మాస్యూటికల్ పరిశోధనలో డాక్టర్ లోల్లా సిద్ధార్థకు పీహెచ్డీ



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థి లోల్లా సిద్ధార్థకు పీహెచ్‌డీ వరించింది. 'ఎల్సీ-ఎంఎస్/ఎంఎస్ ద్వారా బయోలాజికల్ మ్యాట్రిక్స్‌లో ఎంచుకున్న ఔషధాల అభివృద్ధి, ధ్రువీకరణ, ఫార్మకోకైనెటిక్ అధ్యయనాలకు వినియోగం'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ సిద్ధార్థ అధ్యయనం మానవ ప్లాస్మాలో కాప్మాటినిబ్, ఫోస్టెంసావిర్, రెలుగోలిక్స్, ఖచ్చితమైన పరిమాణీకరణ కోసం అత్యంత సున్నితమైన ఎల్సీ-ఎంఎస్/ఎంఎస్ పద్ధతుల అభివృద్ధి, ధ్రువీకరణకు దారితీసిందని తెలిపారు. ఈ అత్యాధునిక విశ్లేషణాత్మక పద్ధతులు ఫార్మకోకైనెటిక్ అధ్యయనాలు, ఔషధ అభివృద్ధి, క్లినికల్ పరిశోధన, చికిత్సా ఔషధ పర్యవేక్షణలో కీలకమైనవి, బయోఫార్మాస్యూటికల్ విశ్లేషణలో మెరుగైన ఖచ్చితత్వం, విశ్వసనీయతను నిర్ధారిస్తాయన్నారు. ఆయన చేసిన కృషి ఆధునిక ఔషధ పరిశోధనలో ఎల్సీ-ఎంఎస్/ఎంఎస్ పరివర్తనాత్మక పాత్రను నొక్కి చెప్పడమే గాక, సురక్షితమైన, మరింత ప్రభావవంతమైన చికిత్సా పరిష్కారాలకు మార్గం సుగమం చేస్తుందన్నారు. డాక్టర్ సిద్ధార్థ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగతరణ్ దాస్, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

జిల్లాలో రేషన్‌షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ

-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
నవతెలంగాణ-సంగారెడ్డి



జిల్లాలోని అన్ని మండలాలలో చౌక ధరల దుకాణాల(రేషన్‌షాపుల) ద్వారా లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల బియ్యం చొప్పున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభమైనట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని రేషన్ దుకాణాలకు సన్నబియ్యం పౌరసరఫరాల శాఖ గోదాముల నుంచి సరఫరా జరిగినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం జిల్లాలో అన్ని మండలాల్లో ఆయా మండలాల చెందిన ప్రజాప్రతినిధులు అధికారులు మంగళవారం ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలో 846 రేషన్ దుకాణాల ద్వారా 378728 రేషన్ కార్డులకు, 79987.81 క్వింటాల రేషన్ బియ్యం పంపిణీకి చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. రేషన్ కార్డులో పేర్లు నమోదు అయిన ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నాణ్యమైన సన్న బియ్యం ఈ పథకాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నవతెలంగాణ
సంగారెడ్డి
బుధవారం | 02 ఏప్రిల్ 2025 | www.navatelangana.com

వక్ఫ్ సవరణ చట్టం-2024ను రద్దు చేయాలి

నవతెలంగాణ-కొండాపూర్



వక్ఫ సవరణ చట్టం-2024ను రద్దు చేయాలని సీపీఐ(ఎం) కొండాపూర్ మండల కమిటీ సభ్యులు ఆసిఫ్ అలీ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. వక్ఫ్ సవరణ చట్టం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగానికి వ్యతిరేకంగా వక్ఫ బోర్డ్ ఆస్తులను తన ఆధీనంలోకి తీసుకోవాలని ఉద్దేశంతో పార్లమెంటులో బిల్లు ప్రతిపాదన చేస్తుందన్నారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయకపోతే పెద్ద ఎత్తున సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆయనతో పాటు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.రాజయ్య ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మున్సిపాలిటీ నాలుగో వార్డులో బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు అంజాగౌడ్ పుట్టినరోజు సందర్భంగా అంజన్న యువ సైన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, అంబదాస్, మాజీ సర్పంచ్లు సంగప్ప,సింధు,కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, మండల పార్టీ యువత అధ్యక్షులు మచ్చేందర్, నాయకులు భూమయ్య,నాగరాజు, లక్ష్మణ్ నాయక్,అబ్బు పటేల్, శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ సీజ్

నవతెలంగాణ-జిన్నారం



మండల కేంద్రమైన జిన్నారంలోని సర్వే నెంబర్-1లో హెచ్ఎండిఏకు చెందిన భూముల నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్‌ను సీజ్ చేసినట్లు జిన్నారం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. హెచ్ఎండిఏ అధికారుల ఫిర్యాదు మేరకు అక్రమంగా మట్టిని తరిస్తున్న వాహనాన్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ భూముల నుంచి ఎలాంటి పర్మిషన్లు లేకుండా మట్టి, ఇసుక తదితరాలను తరలించినట్లయితే చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నాగలక్ష్మి హెచ్చరించారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

-అరెస్టులు, కేసులు నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు
నవతెలంగాణ-సంగారెడ్డి



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) 400 ఎకరాల భూములను అమ్మడాన్ని ఆపాలని పోరాడుతున్న హెచ్ సీయూ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకుడు నవీన్ మీద పెట్టిన కేసులను ఎత్తివేయాలని, వాళ్లని విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ రాష్ట్రవ్యాప్తంగా నిరసనకు పిలుపు ఇవ్వడంతో సంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజేష్ మహేష్ జిల్లా ఉపాధ్యక్షులు హరీష్ జిల్లా కమిటీ సభ్యులు అర్జున్ సంగారెడ్డిలో, జిల్లా సహాయ కార్యదర్శి రజినీకాంత్‌ను సదాశివపేటలో అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లోకు తరలించిన పోలీసులు. ఈ అక్రమ అరెస్టులను ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజేష్ మహేష్ అన్నారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టులు కేసులు నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు అని అన్నారు.

ప్రజాసంఘాల నాయకుల అరెస్ట్

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



హెచ్‌సీయూ 400 ఎకరాల భూములను వేలంపాట వెయ్యొద్దని చలో హెచ్‌సీయూ కార్యక్రమం సీపీఐ(ఎం) పిలుపునివ్వడంతో నారాయణఖేడ్, నాగల్ గిద్ద, మానూర్ మండలాలలో ప్రజాసంఘాల నాయకులను సంతోష్, గణపతిలను పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు.

నేడు ఈద్ మిలాప్‌కి మంత్రి రాక..!

నవతెలంగాణ-మునిపల్లి



మండలంలోని కంకోల్ గ్రామంలోని అభిషేక్ ఫంక్షన్ హాల్‌లో ఈద్ మిలాప్ వేడుకకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహ హాజరవుతున్నట్లు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పిల్లోడి సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈద్ మిలాప్ కార్యక్రమం ఎంతో పవిత్రమైనదని రంజాన్ తర్వాత సామరస్యానికి గుర్తుగా నిర్వహించి అన్ని మతాల ప్రజలందరూ కలిసి కలుసుకోవడానికి, సామరస్యంగా ఉండటానికి ఒక వేదికగా పనిచేస్తుందన్నారు. ఇంతటి పవిత్రమైన కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేసి అందరమూ ఒకటే అనే సహోదర ప్రేమ చాటాలని ఆయన మండల ఆయా మతాల నాయకులకు, పార్టీ శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చారు.

సీఎం, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం



నవతెలంగాణ-జిన్నారం

తెలంగాణ ప్రజలకు సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి దామోదర్ రాజనర్సింహ చిత్రపటాలకు మండల కేంద్రమైన జిన్నారంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాలాభిషేకం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యనగండ్ల నరేందర్, మాజీ ఎంపీటీసీ పుట్టి భాస్కర్, కోటేష్, స్థానిక రేషన్ డీలర్ రాఘవేందర్ రెడ్డి, పల్నాటి భాస్కర్, ఎర్రవాలి ప్రవీణ్ విష్ణుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్‌లో షీర్ ఖుర్మా ఏర్పాటు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్‌లో బార్ అసోసియేషన్ గ్రంథాలయ కార్యదర్శి న్యాయవాది మహమ్మద్ నిజామొద్దీన్ రషీద్ న్యాయవాదుల కొరకు రంజాన్ పండగ సందర్భంగా షీర్ ఖుర్మా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది జి. హన్మంత రెడ్డి, వినీల రెడ్డి నూతనంగా ఎన్నుకోబడ్డ గ్రంథాలయ కార్యదర్శి మహమ్మద్ నిజామొద్దీన్ రషీద్‌ని జెయింట్ సెక్రటరీ ఫర్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ యాక్టివిటీస్ టి. శ్రీనివాస్‌ని శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, డి.నారాయణ, దేవిదాస్ నాయక్, ఆర్. శ్రీనివాస్, జి.నరసింహ, సుభాష్ చందర్, నర్సింలు, శ్రీకాంత్, రవి కుమార్, కె. రవి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ప్రతిష్టాత్మంగా ప్రారంభమైన సన్నబియ్యం పంపిణీ













నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన హామీలో భాగంగా పేదలకు ఒక్కొకరికి ప్రతి నెల 6 కిలోల సన్న బియ్యం అందిస్తున్నామని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. నాగల్‌గిద్ద మండల పరిధిలోని ఏనక్‌పల్లి గ్రామంలోని రేషన్ షాప్‌లో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో 3.10 కోట్ల మంది లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. అలాగే 30 లక్షల కొత్త రేషన్ కార్డులను త్వరలోనే జారీ చేస్తున్నామన్నారు. గత పదేండ్ల కాలం నుంచి ఏ ఒక్కరికి కూడా ఒక కొత్త రేషన్ కార్డు అమలు చేయలేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలని, మా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉన్నతాధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, ఏనక్‌పల్లి గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చౌటకూర్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని రాష్ట్రంలో పంపిణీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. అందులో భాగంగా మండలంలోని చక్రియాల్ గ్రామంలో సన్న బియ్యం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ మండలాధ్యక్షులు నత్తి దశరథ్ మంగళవారం ప్రారంభిం చించారు. అనంతరం లబ్దిదారులకు సన్నబియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, ఆత్మ కమిటీ చైర్మెన్ మల్లారెడి, కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు రాజశేఖర్, ఆలయ కమిటీ చైర్మెన్ లక్ష్మణ్, మాజీ ఆలయ చైర్మెన్ విష్ణు వర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీలు పండరి, ప్రభుశేఖర్‌రెడ్డి, ఆలయ కమిటీ డైరెక్టర్లు సత్యనారాయణ, నర్సింలు, గ్రామ కాంగ్రెస్ నాయకులు భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కంది : కాంగ్రెస్ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఆమె ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారమే ప్రజలకు నాణ్యమైన సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయలక్ష్మి, నాయబ్ తహసీల్దార్ మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు చేర్యాల ఆంజనేయులు, మోతిలాల్, చిన్న సాయి శ్రీరామ్, రఘు గౌడ్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




నవతెలంగాణ-కొండాపూర్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకంలోని భాగంగా కొండాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో సంగారెడ్డి ఆత్మ కమిటీ చైర్మెన్ వై.ప్రభు, కాంగ్రెస్ సీనియర్ నాయకులతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఉగాది, రంజాన్ కానుకగా పేదలకు ఉచిత సన్నబియ్యం అందించిన సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు, నరసింహారెడ్డి, నరసింహులు, జయ రాములు, డీలర్ రాజు, గోపాల్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అమీన్‌పూర్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డు దారులకు ఉగాది పండుగ నుంచి సన్న బియ్యం పంపిణీ చేయాలని సంకల్పించడం ఎంతో సంతోషదాయకం అని అమీన్పూర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి అన్నారు. మంగళవారం అమీనుపూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ, వందనపురి కాలని రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మెన్ బి.సుధాకర్‌యాదవ్, అమీనుపూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ రమేష్ యాదవ్‌లతో ఆయన కలిసి రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్న ఈ పథకం బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతో తోడ్పాటును అందిస్తున్నదన్నారు. సంక్షేమ కార్యక్రమాలు నియోజకవర్గం పరిధిలో ఖచ్చితంగా అమలు జరిగేలా చేస్తున్న పటాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ కాటా శ్రీనివాస్ గౌడ్ కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోక అనిరుద్ రెడ్డి, శివాలయ డైరెక్టర్ గొల్ల మల్లేష్, రేషన్ డీలర్ మైపాల్ రెడ్డి, ఇతర రేషన్ షాప్ డీలర్స్, రేషన్ కార్డు లబ్ధిదారులు, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జిన్నారం: కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం హర్షనీయమని జిన్నారం ఎంపీపీ మాజీ ఉపాధ్యక్షులు గంగు రమేష్, మాజీ సర్పంచులు శివరాజ్ దేవేందర్, గోవింద్ రాజ్ లు అన్నారు. జిన్నారం మండల పరిధిలోని ఊట్ల గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వారు చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్లోళ్ల మహేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జింకల రవీందర్, నాయకులు జింకల మధు, పూజరి రాజు సుంకరబోయిన మహేష్, యాదగిరి, జహంగీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గుమ్మడిదల : గ్రామ గ్రామాన రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తూ కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహిం చుకున్నారు. గుమ్మడిదల మండలంలోని 8 పంచాయతీలు, 5 మున్సిపాలిటీ గ్రామాల పరిధిలో సన్న బియ్యం పంపిణీ చేస్తూ ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉత్సవాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే వంటగ్యాస్ పథకం, రైతు భరోసా, తదితర పథకాలను ఇప్పటికే అమలు చేశామ న్నారు. సామాన్య ప్రజల అభివృద్ధి కేవలం కాంగ్రెస్తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు మద్ది వీరారెడ్డి, శ్రీభద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ మద్ది ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జయశంకర్ గౌడ్, నాయకులు, తదితరులున్నారు.

పోలీసు స్టేషన్లల్లో ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ





నవతెలంగాణ-కోహిర్, జహీరాబాద్

సరిహద్దులో నుంచి ఎలాంటివి అక్రమ రవాణా జరగకుండా నిఘా కట్టుదిట్టం చేయాలని, ఆన్లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ ఆప్స్, సైబర్ క్రైమ్స్ గురించి, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. మంగళవారం జహీరాబాద్ పరిధిలోని పోలీస్ స్టేషన్లల్లో, కోహిర్ పోలీసు స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మిక తనిఖీ చేశారు. మొదట జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి, అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్‌లో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీసు స్టేషన్ ఆవరణ, సిబ్బంది బ్యారెక్ పరిశుభ్రతను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్టేషన్ రికార్డులను తనిఖీ చేస్తూ.. హిస్టరీ షీటర్‌లను రెగ్యులర్‌గా తనిఖీ చేస్తూ రికార్డుల్లో అప్ డేట్ చేయాలన్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల వివరాలను అడిగి తెలుసుకొని, ఆ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, ముఖ్యంగా మిస్సింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, ప్రతి కేసులో నాణ్యమైన, ఇన్వెస్టిగేషన్ చేయాలని యస్‌హెచ్‌ఓ కు సూచనలు చేశారు. రాష్ట్ర సరిహద్దు పోలీసు స్టేషన్లు అయిన కోహిర్ జహీరాబాద్, చిరాగ్‌పల్లి ప్రాంతాల నుంచి ఎలాంటివి అక్రమ రవాణా జరగకుండా నిఘా కట్టుదిట్టం చేయాలని డియస్పీకి సూచలనలు చేశారు. సరిహద్దు ప్రాంతాలలో, ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. హిస్టరీ షీటర్లు, సంఘవిద్రోహశక్తులు, అల్లరి మూకలపై ప్రత్యేక నిఘా ఉంటుందని, ఎవరైన చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, అట్టి వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. ఈ తనిఖీలో ఎస్పీ వెంబడి జహీరాబాద్ డియస్పీ రామ్ మోహన్ రెడ్డి, సీఐ శివలిగం,ఎస్సైలు కాశీనాథ్, ప్రసాద్‌రావు, కోహిర్ ఎస్సై సతీష్ వర్మ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

అక్రమ అరెస్టును నిరసిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

-హెచ్‌సీయూ భూముల జోలికొస్తే రాష్ట్రా వ్యాప్తంగా ఉద్యమలు
-ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్
నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్రంలో మరో బుల్డోజురుల ప్రభుత్వం నడుస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ అన్నారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఐటీఐ వద్ద రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తుంటే పోలీసులు అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో బుల్డోజరులను పెట్టి మూగజీవాల ప్రాణాలు తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హెచ్‌సీయూ విద్యార్థులు గత వారం రోజుల నుంచి మా యూనివర్సిటీ భూములను వేలం వెయ్యద్దు అని ఉద్యమాలు చేస్తూ ఉంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థులపై అక్రమంగా లాఠీచార్జిలు చేపిస్తూ అరెస్టులు చేస్తున్నారన్నారు. కార్పొరేట్ ప్రయివేటు వ్యక్తులకు యూనివర్సిటీ భూములను కట్టబెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందన్నారు. విద్యార్థులు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో దొరల రాజ్యం నడుస్తుందన్నారు. యూనివర్సిటీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పి యూనివర్సిటీల భూముల జోలికి మేము వెళ్ళమని బహిరంగంగా ప్రెస్ మీట్ పెట్టి చెప్పాలన్నారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా మరో విద్యార్థి ఉద్య మాలు ఉంటాయని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభు త్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాజేష్, జిల్లా కమిటీ సభ్యులు అర్జున్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



గజం భూమిని కూడా వదిలే ప్రసక్తే లేదు

-బీఆర్ఎస్వీ జహీరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి రాకేష్
నవతెలంగాణ-జహీరాబాద్

రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణలోని యునివర్సిటీలకు చెందిన భూముల జోలికి వొస్తే ఊరుకునేది లేదని, ఆ భూముల్లోని గజం భూమి కూడా వదిలే ప్రసక్తి లేదని బీఆర్ఎస్‌విద్యార్థి విభాగం జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి రాకేష్ హెచ్చరించారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో రాకేష్ మాట్లాడుతు.. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన వందల ఎకరాల అటవీ ప్రాంత భూములులోని చెట్లను నరికి వేయడానికి బుడోజర్లు తెచ్చి యూనివర్సిటి భూములను వాటి సహకారంతో క్లీన్ చేసి భూదందాకు తెరలేపిందన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమా లేక బుడోజర్ల ప్రభుత్వమా అని ఎద్దేవ చేసారు. రేవంత్ రెడ్డి తన తమ్ముళ్ళ కోసం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి తన తమ్ముళ్లకు యూనివ ర్సిటీకి చెందిన ప్రభుత్వ భూములను కట్టబెట్టాలని చూస్తునా ్నరన్నారు. ప్రభుత్వ భూములను అమ్మలని చూస్తే విద్యార్థులు చూస్తు ఊరుకోబోరని కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. విధ్యార్థులు, ప్రధాన ప్రతిపక్షం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే పోలీసుల ద్వారా అక్రమ అరెస్టులు చేసి నిర్బంధం సృష్టించి భయాందోళనకు గురి చేస్తున్నారు. పోలీసులు అక్రమ కేసులు పెట్టి విద్యార్థులు చేస్తున్న సమస్యలపై పోరాటాలను ఆపేందుకు కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. ఇకనైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇలాంటి పనికి మాలిన చర్యలు మానుకుని సెంట్రల్ యూనివర్సిటి భూముల జోలికి రాకూడదని ఒకవేళ ఇదే దుశ్చర్యకు పాల్పడితే బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్వీ నాయకులు ఓంకార్, పరశురాం, ఫయాజ్, మారుతి యాదవ్, రాఘు తేజ, అవెస్, అజీమ్, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.



ఛలో సెంట్రల్ యూనివర్సిటీ పిలుపు విచ్ఛిన్నం





-ముందస్తు అరెస్టులు చేయదాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం..
-సెంట్రల్ యూనివర్సిటీ భూములు యూనివర్సిటీకే దక్కాలి
-ఏకపక్షంగా భూమి స్వాధీనం మంచిది కాదు...
-సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుల కే.రాజయ్య,బి. రాంచందర్
నవతెలంగాణ-అమీన్‌పూర్, జహీరాబాద్

చలో సెంట్రల్ యూనివర్సిటీ పిలుపును విచ్ఛినం చేయడం కోసం ముందస్తుగా సీపీఐ(ఎం) నాయకులను అమీన్‌పూర్ పోలీసులు అరెస్టు చేశార, ఈ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే. రాజయ్య, బి. రాంచందర్ తెలిపారు. చలో హెచ్‌సీయూ సీపీఐ(ఎం) పిలుపునివ్వడంతో మంగళవారం పోలీసులు ముదస్తుగా సీపీఐ(ఎం) నాయకులను అరెస్టు చేసి పోలిస్ స్టేషన్‌కు తరిలించారు. ఈ సందర్భంగా కే.రాజయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ నిర్బంధ కాండను అందరూ ఖండించాలని కోరారు. ప్రభుత్వము ఏకపక్షంగా, దౌర్జన్యంగా భూములను స్వాధీనం చేసుకోవడన్నీ తీవ్రంగా ఖండిస్తూ, ప్రభుత్వ వైఖరిని ఇదేం వైఖరి అని సూటిగా ప్రశ్నించారు. ఆ భూమి ప్రభుత్వానికి ఎలా చెందిందని, ఏం ఆధారాలు ఉన్నాయని ప్రశ్నించారు. నిజంగానే ప్రభుత్వ భూమి అయితే అన్ని ఆధారాలు చూపించిన తర్వాత అందరిని కన్విన్స్ చేసిన తర్వాత పొజిషన్లోకి పోవాలి. అంతే కానీ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌కు తెలవకుండా యూనివర్సిటీ విద్యార్థులు తెలవకుండా భూములు ఎలా స్వాధీనం చేసుకుంటారన్నారు. ఈ దౌర్జన్యం ఎక్కువ రోజులు చెల్లదని అన్నారు. దౌర్జన్యంతో బలవంతంగా, పోలీసులు నిర్బంధంతో ఏ పని చేసినా ఫలితం దక్కదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వీటికి వెంటనే సస్తి పలికాలని డిమాండ్ చేశారు. ఈ భూములను ఆక్రమించుకోవడానికి ఈ మాఫీయ వెనకాల ఎవరు ఉన్నారో ప్రభుత్వం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. చిన్న సాకు చూపి మా భూముల అనడం సరికాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నాయకులను అరెస్టు చేయడం తీవ్రంగా ఖండించారు. సంగారెడ్డి జిల్లాలో కూడా విస్తృతంగా అరెస్టులు చేశారని తెలిపారు. ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే మరింతగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. విద్యాసంస్థలకు ఇచ్చిన భూము లను రాబోయే కాలంలో ఇంకా విద్యారంగానికి ఉపయోగిం చాలి తప్ప, వ్యాపారం కోసమో, వ్యక్తుల కోసం కాదన్నారు. అరెస్టు చేసిన వారిలో ఆయనతో పాటు పటాన్చెరు ఏరియా సీపీఐ(ఎం) నాయకులు జార్జి, నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి శవ రాజకీయాలు మానుకోవాలి

-కాంగ్రెస్ కల్హేర్ మండలాధ్యక్షులు బూరుగుల పోచయ్య
నవతెలంగాణ-కల్హేర్



గత రెండు పర్యాయాలు సంవత్సరాలు నారాయణఖేడ్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా బాధ్యత గల పదవి చేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి వాస్తవాలను తెలుసుకొని మాట్లాడాలని, శవ రాజకీయాలు మానుకోవాలని కల్హేర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూరుగుల పోచయ్య, పార్టీ జిల్లా నాయకులు దేవదాస్‌లు అన్నారు. వారు మంగళవారం మండల కేంద్రమైన కల్హేర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూపాల్ రెడ్డి శవ రాజకీయాలు మానుకొని ఇతర పార్టీలపై ఏది పడితే అది అభండాలు వేయకుండా వాస్తవాలను తెలుసుకొని మాట్లాడాలన్నారు. గత రెండు రోజుల క్రితం హరిసింగ్ అనే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త హత్యకు గురయిన విషయం విధితమే. అయితే ఈ హత్యను కాంగ్రెస్ పార్టి వారు చేయించినట్లు రాజకీయ లబ్ధికోసం కాంగ్రెస్ పార్టి వారిపైన నిరాధార ఆరోపణలు చేశారు. చివరకు పోలీసుల దర్యాప్తులో భూపాల్ రెడ్డి అనుచరుని బావ నుదోషిగా తేల్చారన్నారు. ఇతర పార్టీలపై బుర్దచల్లి రాజకీయ పబ్బం గడుపుకోవడం మానుకోవాలన్నారు. ఏ విషయమైనా మాట్లాడే ముందు నిజాలు తెలుసుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు బి. పోచయ్య , జిల్లా నాయకులు జి. దేవదాస్, మహిపాల్ రెడ్డి, ఫయ్యూమ్, నాగ్దర్. పోచయ్య, సాయిలు,సత్యగౌడ్, బాలయ్య, షబ్బీర్, తదితరులు, పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

-సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.రాజయ్య
నవతెలంగాణ-కొండాపూర్



అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, ప్రజా ప్రభుత్వం అంటే ఇదేనా..! రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలను సమీకరించే పేరుతో హెచ్‌సీయూలోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని ఏప్రిల్ 8 నుంచి 15 వరకు వేసే వేలంను వెంటనే ఆపాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకుల పోరాటంలో పోలీసులు కర్కశంగా లాటిచార్జ్ చేసి అరెస్టు చేయడాన్ని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.రాజయ్య తీవ్రంగా ఖండించారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో హెచ్‌సీయూ పిలుపునివ్వడంతో మంగళవారం పోలీసులు ముందస్తుగా సీపీఐ(ఎం) నాయకులను అరెస్టు పోలిస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం మాదిరిగానే ప్రభుత్వ భూములను వేలం వేస్తూ ప్రయివేటు సంస్థల వ్యక్తులకు ధారాదత్తం చేసే విధానాన్ని ప్రభుత్వం విరమించు కోవాలని హెచ్చరించారు. పోలీసులు విద్యార్థులపై జరిపిన లాఠీచార్జ్, అక్రమ అరెస్టులు, భయ భ్రాంతులకు గురి చేయడం లాంటివి విరమిం చుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హెచ్సీయూ భూములలోని గజం స్థలం కూడా వేలం వేయకుండా విద్య సముదాయానికి పరీక్షించాలని సీపీఐ(ఎం) ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని తెలిపారు.

ఎస్ఐని గాయపరిచిన సంఘటనలో కేసు నమోదు

నవతెలంగాణ-జిన్నారం: మండల కేంద్రమైన జిన్నారంలో మండల పరిషత్ కార్యాలయం సమీపంలో వాహన తనిఖీలో భాగంగా జిన్నారం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ నాగలక్ష్మి బృందం విధులు నిర్వర్తిస్తుండగా ఆగి ఉన్న కారును ఢీకొట్టి తప్పించుకునే ప్రయత్నంతో పాటు ఎస్సైని గాయపరిచిన సంఘటనలో ఒకరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు జిన్నారం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగలక్ష్మి తెలిపారు. ఈ సంఘటనలో అమీన్పూర్ మున్సిపాలిటీకి చెందిన ఉస్కేబాయి నర్సింగ్ రావు పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

సుభాష్ విగ్రహం వద్ద అంబలి కేంద్రం ప్రారంభం

- వేసవిలో ప్రజల ఆరోగ్యంతో పాటు దాహార్తి తీర్చడమే లక్ష్యం



నవతెలంగాణ- మెదక్ డెస్క్‌/తూప్రాన్

తూప్రాన్‌లో శ్రీ సూర్య చంద్ర ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేసవి కాలంలో ఎండల తీవ్రత పెరిగినందున మంగళవారం సుభాష్ విగ్రహం వద్ద అంబలి పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు. శ్రీ గణేష్ బట్టలు దుకాణం యజమాని శివరామ్ దేవసాయి సహకారంతో ఈ కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అంబలి కేంద్రం ప్రతి రోజు ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు వరకు కొనసాగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుభాష్ చంద్రబోస్ యూత్ అసోసియేషన్ నాయకులు ఆకుల శ్రీరాములు, స్వర్గం వెంకట నారాయణ, ఎక్కళ్ దేవ్ వెంకటేష్ యాదవ్, జంగం రాములు, గణపతి టెక్స్ టైల్స్ బట్టల దుకాణం యజమాని శివరామ్ దేవసాయి, అతని కుమారులు, షాప్ సిబ్బంది, సుభాష్ చంద్రబోస్ యూత్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేసిన ఎమ్మెల్యే సునీతారెడ్డి



నవతెలంగాణ-శివ్వంపేట

మండల కేంద్రమైన శివ్వంపేటకు చెందిన కట్టెల నాగమణి అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నది. ఈ విషయం మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త ద్వారా తెలుసుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి ప్రభుత్వం నుంచి రూ.లక్ష ఎల్‌ఓసీ మంజూరు చేయించి మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రులలో ఆరోగ్యం బాగు చేయించుకునే నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం నుంచి ఆర్థికంగా సహకారం అందించే ఎల్‌ఓసీ చెక్కు కొండంత అండగా నిలుస్తాయని ఆమె అన్నారు. బాధిత కుటుంబాల తరుపున శివ్వంపేట మాజీ ఉపసర్పంచ్ రాజీపేట పద్మ వెంకటేష్‌లు, ఎల్‌ఓసీ చెక్కును మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త అభ్యర్థన ద్వారా మంజూరు చేయిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజీపేట వెంకటేష్, కట్టెల చంద్రం, కట్టెల శంకు, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో అతిగం స్వామిగౌడ్ అనారోగ్యంతో మరణించాడు. ఈ విషయం తెలుసుకోన్న మెదక్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జి కాంటారెడ్డి తిరుపతిరెడ్డి మృతుని కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, మండల మాజీ కో-ఆప్షన్ నెంబర్ మొహమ్మద్ గౌస్, సీనియర్ నాయకులు, జేల్లా దుబ్బరాజా గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు యాదగిరి, మాజీ ఎంపీటీసీ పర్శా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువు పొడిగింపు



నవతెలంగాణ-నార్సింగి

తెలంగాణ రాష్ట్ర యువత స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కోసం దరఖాస్తు చేసుకునే చివరి తేదీని ఈ నెల 14 వరకు పొడిగించారని, ఈ అవకాశాన్ని దరఖాస్తుదారులు, సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. కావాల్సిన పత్రాల గురించి వివరిస్తూ దరఖాస్తు దారు లు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రం, పాన్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, వ్యవసాయ సంబంధిత పథకాల కోసం పట్టా పాసు పుస్తకం, దివ్యాంగుల కోసం సదరం, దరఖాస్తు దారుడి మొబైల్ నంబర్ వంటి అవసరమైన ధృవ పత్రాలు ఉండాలని సూచించారు. స్వయం ఉపాధికి ప్రభుత్వ రాయితీతో పాటు బ్యాంకు రుణం అందుబాటులో ఉంటుందని తెలిపారు. అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ఆనంద్ కోరారు.

ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు



నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని లింగోజీగూడ గ్రామ శివారులో వెలసిన శ్రీరేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, కళ్యాణ మహోత్సవ వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తులు వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి సామూహిక బోనాలు తీసి, మహిళా ఓడిబియ్యం పోసి, మొక్కులు చెల్లించుకున్నారు. జాతర ఉత్సవాల నిర్వహణ కోసం అమ్మవారి దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేశారు. దంతాన్ పల్లి ఒగ్గు కళాకారులు అమ్మవారి జీవిత చరిత్రను భక్తులకు ఒగ్గు కథ రూపంలో వివరించారు. అనంతరం భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో జాతర నిర్వాహకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ వెళ్లిన విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం నాయకులు



నవతెలంగాణ-నర్సాపూర్

ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద బుధవారం జరిగే బీసీల రిజర్వేషన్లు 42 శాతం సాధన కోసం మహాధర్నాకు మంగళవారం విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కౌలే జగన్నాథం ఆధ్వర్యంలో నర్సాపూర్‌కు చెందిన విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ నాయకులు ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ఢిల్లీ బయల్దేరి వెళ్లిన వారిలో నర్సాపూర్‌కు చెందిన విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంగం నాయకులు వడ్ల బిక్షపతి చారి, కమ్మరి వెంకటేశం చారి, వడ్ల నరేందర్ చారి, వడ్ల ప్రవీణ్ చారి, అంజయ్య చారి, సదానందం చారి, సతీష్ చారి తదితరులు ఉన్నారు.


రాములోరి కల్యాణానికి సీజీఆర్‌కు ఆహ్వానం



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలోని కోదండ రామాలయంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించే రాములోరి కల్యాణోత్సవాలకు గుమ్మడిదల సీజర్ ట్రస్ట్ అధినేత చీమల గోవర్ధన్ రెడ్డిని ఆలయ కమిటీ ప్రతినిధులు ఉత్సవ నిర్వాకులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. వారు కోదండ రామాలయం కమిటీ చైర్మెన్ బురెడ్డిగారి బూచిరెడ్డి నేతృత్వంలో ఆహ్వాన పత్రికను ఆయనకు అందించారు. ఈ కార్యక్రమంలో బురెడ్డిగారి భోజ రెడ్డి భోజిరెడ్డి, లక్కిరెడ్డిగారి నరసింహారెడ్డి, నీలం నర్సింలు, దన్నారం బిక్షపతి, సదానంద రెడ్డి, చంద్రారెడ్డి, ఆంజనేయులు, సాయిశ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బీఐ ఫౌండేషన్ డే శుభాకాంక్షలు



నవతెలంగాణ-మెదక్ డెస్క్

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ డే సందర్భంగా స్థానిక బ్యాంకు సిబ్బందికి సదాశివపేటలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పి మురళీకృష్ణ ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. నాడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ హిల్టన్ యంగ్ కమిషన్‌తో జరిపిన చర్చలు, చేసిన సిఫార్సులు ఫలితంగా భారత రిజర్వ్ బ్యాంక్ 1935 ఏప్రిల్ 1 స్థాపించబడిందన్నారు. అంబేద్కర్ రాసిన "రూపాయి సమస్య దాని మూలం దాని పరిష్కారం" అనే వ్యాసంలో రూపాయి విలువ బలహీనత ఆర్థిక సంక్షేమం గురించి వివరించారన్నారు. ఈయన సామాజిక రాజకీయవేత్తనే కాక ఆర్థికవేత్తగా ఈ దేశానికి ఎనలేని సేవ చేశారు. దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభం రూపాయి విలువ బలహీనత, ఆర్థిక క్షీణత, వంటి పరిస్థితుల్లో భారతదేశం కరెన్సీని శక్తివంతం చేయడానికి ఈ దేశానికి స్వతంత్ర ఆర్థిక నియంత్రణ సంస్థ ఉండాలని గట్టిగా కోరాడన్నారు. 1926లో హిల్టన్ యంగ్ కమిషన్‌తో చర్చలు జరిపి భారత రిజర్వ్ బ్యాంక్ ను ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర వహించాడని తెలిపారు. దీన్ని ఫలితంగా దేశం మొత్తం ఏప్రిల్ 1తేదీని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ డే నిర్వహించుకుంటారని ప్రకటనలో మురళీకృష్ణ తెలిపారు.

ప్రజలకు మంచి వైద్య సేవలను అందించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





నవతెలంగాణ-మనోహరాబాద్

ఆరోగ్య కేంద్రానికి వచ్చే పేషెంట్లకు మంచి వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని, ప్రజలకు అందించే వైద్య సేవలు, వార్డులను, ల్యాబ్, డెలివరీ రూమ్, ఫార్మసీలను ఆయన పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు వైద్యులు అందించే సేవలను రోగుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అలాగే రోగులకు మేరుగైన సేవలు అందించే పోషణ్ కిట్స్‌లను ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వైద్యులు సకాలంలో వస్తున్నారా లేదా అని వారి హాజరు పట్టికను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే పేషంట్లకు మంచి వైద్య సేవలు అందించాలని ఆస్పత్రి సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది, పేషెట్లు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి నిప్పంటించిన దుండగులను కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ-నిజాంపేట

రాజ్యాంగ నిర్మాత బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పంటించిన దుండగులను కఠినంగా శిక్షించాలని మండల కేంద్రంలో దళిత ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పర్వదినాన తెలంగాణ రాష్ట్రం గద్వాల్ జిల్లాలోని, కేటి దొడ్డి మండలం ఇర్కిచెడు గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి, సందర్భంగా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు దళితులు బహుజనులు కలసి స్టాండ్ నిర్మాణం చేసి విగ్రహం ఏర్పాటు ప్రయత్నంలో ఉన్నట్లు తెలిపారు. అదే గ్రామానికి చెందిన మరో వర్గం వారు అంబేద్కర్ విగ్రహం పెట్టొదని దాని వల్ల మాకు ఇబ్బంది అవుతుందని ఘర్షణకు దిగారు. ఘర్షణలో భాగంగా కొంతమంది దుండగులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని దోషులను కఠినంగా శిక్షించి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను నమోదు చేసి ఉరిశిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఏప్రిల్ మాసం మహనీయుల మాసంగా మహనీయుల జయంతులు చేస్తున్న క్రమంలో ఇలాంటి దుర్ఘటన జరగడం బాధాకరమని ఇలాంటి చర్యలు మళ్లీ పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠినమైన జీవోలు తెచ్చి రక్షణ కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్, ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్, కొమ్మట బాబు, ఎమ్మార్పీఎస్‌టీఎస్ మండల అధ్యక్షులు జనగామ స్వామి, డొక్కా రామస్వామి, కాకి బాలరాజ్, బ్యాగరి రాజు, గుడ్ల బాబు, కొమ్మాట ఎల్లం, తదితరులు పాల్గొన్నారు.

నేడు 108 ఈఎంటీ దినోత్సవం





నవతెలంగాణ-మెదక్ డెస్క్

అత్యవసర వైద్య సేవల్లో అంకిత భావంతో సేవలందిస్తున్న 108 అంబులెన్స్‌లోని ఈఎంటీ (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్)ల సేవలను గుర్తించేందుకు జీవీకే ఈఎంఆర్ఐ 108 సంస్థ తేది ఏప్రిల్ 2న ఈఎంటీ దినోత్సవం నిర్వహించనుంది. జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జనార్దన్, ఈఎంఈ అప్రోచ్‌లు ఈ వేడుకలను విజయవంతం చేయాలని ఈఎంటీలు శ్రీనివాస్ గౌడ్, జాకప్ ఫ్రాన్సిస్, ఎం.శ్రీనివాస్, లింగులాల్, స్వామి, హలిం, శివ, వెంకట్‌లకు సూచించారు. అంబులెన్స్ సిబ్బంది అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. వారు రోడ్డు ప్రమాదాలు, గుండెపోటులు, ప్రసూతి సంక్షోభాలు, అగ్ని ప్రమాదాలు, అకస్మాత్తుగా జరిగే గుండె, మెదడు సంబంధిత సమస్యల వంటి అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించి ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ సేవలను మరింత ప్రోత్సహించేందుకు, ఈఎంటీల అంకిత భావాన్ని గుర్తించేందుకు 108 సంస్థ ఈ దినోత్సవాన్ని జరపాలని నిర్ణయించింది. మెదక్ జిల్లాలోని 21 అంబులెన్స్ కేంద్రాల్లోనూ ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. అంబులెన్స్ సేవలు ప్రారంభమైనప్పటి నుంచి లక్షలాది మంది ప్రాణాలను కాపాడటంలో ఈఎంటీలు కీలకంగా వ్యవహరిస్తున్నారు. వారికి అవసరమైన శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక వైద్య పరికరాలను అందించేందుకు, ఈ సంస్థ కృషి చేస్తోంది. ఈ దినోత్సవం ద్వారా ఈఎంటీల సేవలను గౌరవించడంతో పాటు, ప్రజల్లో అత్యవసర వైద్య సేవలపై అవగాహన పెంచేలా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అంబులెన్స్‌లో పని చేసే ఈఎంటీలు 24 గంటలు ప్రాణాలను కాపాడే యోధులుగా పని చేస్తున్నారు. రాత్రి, పగలు, ఎండ, వాన అనే తేడా లేకుండా సేవలు అందిస్తున్నారు. అనేకసార్లు తీవ్ర ఒత్తిడిలోనూ, ఆపదలో ఉన్న రోగులను కాపాడేందుకు సాహసోపేతంగా వ్యవహరించాల్సి వస్తుంది. ఈ ప్రత్యేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మెదక్ జిల్లాలోని వివిధ అంబులెన్స్ కేంద్రాల్లో ఈఎంటీలకు సన్మాన కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, మోటివేషన్ సెషన్లు నిర్వహించనున్నారు. అత్యుత్తమ సేవలందించిన ఈఎంటీలను ప్రత్యేకంగా గౌరవించనున్నారు.

పేద ప్రజల కోసమే సన్న బియ్యం







నవతెలంగాణ-మెదక్ డెస్క్

పేద ప్రజలు ప్రతిరోజు సన్న బియ్యం తినేలా చేయాలనే సంకల్పంతోనే సీఎం రేవంత్ రెడ్డి ఉచితంగా సన్న బియ్యం అందించే పథకాన్ని ప్రారంభించారని డీసీసీబీ చైర్మెన్ చిట్టి దేవేందర్ రెడ్డి అన్నారు. సన్న బియ్యం అందించే కార్యక్రమాన్ని కొండపాక, దమ్మకపల్లి తదితర గ్రామాల్లో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు రేషన్ దుకాణాల ద్వారా పేదలకు దొడ్డు బియ్యం అందేవని ఇక నుంచి ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం అందుతాయన్నారు. చరిత్రలో ఇది నిలిచిపోయే పథకమని పేర్కొన్నాడు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కృషి చేస్తున్నాడని పేర్కొన్నాడు. కార్యక్రమంలో తహసీల్దార్ దిలీప్ నాయక్, ఆర్ఐ బాలకృష్ణ, నాయకులు వాసరి లింగారావు, మంచాల కనక రాములు, సురేందర్, రవీందర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అలాగే మర్పడగ, సిరిసినగండ్ల తదితర గ్రామాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయా గ్రామాల్లో నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, తిరుపతిరెడ్డి రవీందర్ రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.


నవతెలంగాణ-అక్కన్నపేట : అక్కన్నపేట మండలంలోని చౌటపల్లి, జనగామ, అంతకపేట గౌరవెల్లి, రామవరం, సేవాలాల్ మహారాజ్ తాండ గ్రామాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మండలా ధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, గ్రంథాలయ చైర్మెన్ కేడమ్ లింగ మూర్తి హాజరై మాట్లాడుతూ.. పేదలకు ఉచిత బియ్యం ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీనే అన్నారు. సన్నబియ్యం పంపిణీతో పేదల కళ్ళల్లో సంతోషం వెల్లి విరుస్తుందన్నారు. పేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో అక్కన్నపేట మండలం అభివృద్ధిలో దూసుకుపోతున్నదన్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాంద్రాల దాము, చౌటపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పులికాసి రమేష్, హుస్నాబాద్ సొసైటీ డైరెక్టర్ బుర్ర ప్రభాకర్ గౌడ్, గౌరవెల్లి మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, ఉపసర్పంచ్ కొమ్ముల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

ప్రజాపాలన ప్రభుత్వంలో పేదలు కూడా సన్న బియ్యం తినాలని.. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాములపర్తి తిర్మల్ రెడ్డి, కాంగ్రెస్ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, కాంగ్రెస్ మండల ఉపాధ్యాక్షులు ర్యాకం యాదగిరిలు అన్నారు. మండల పరిధిలోని చేబర్తి గ్రామ రేషన్‌షాప్‌లో లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని 16 గ్రామాలకు గాను 9 రేషన్‌షాపుల్లో ఈ సన్న బియ్యం కార్యక్రమాన్ని సరఫరా చేస్తున్నారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సన్న బియ్యంతో పాటు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ దాచిరి సంజీవులు, కాంగ్రెస్ నాయకులు రఘుపతి, బాలకృష్ణ, అనిల్, అరవింద్ తదితరులున్నారు.

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రంతోపాటు మండల పరిధిలోని పలు గ్రామాలలోని రేషన్ షాపులలో మంగళవారం సన్న బియ్యం పంపిణీ చేశారు. పట్టణ కేంద్రం 9వ వార్డులోని (పోచమ్మ గుడి వీధి) రేషన్ షాపులో బియ్యం పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ చేర్యాల పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, సిద్దిపేట డిసిసి ప్రధాన కార్యదర్శి పుర్మ ఆగంరెడ్డి, మాజీ జడ్పీటీసీ దాసరి కళావతి, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మెన్ ఆడెపు చంద్రయ్య, మంచాల చిరంజీవులు, మార్కెట్ డైరెక్టర్ తడక లింగం తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా కాశీ విశ్వేశ్వర స్వామి జాతర ఉత్సవాలు



నవతెలంగాణ-చౌటకూర్

మండల కేంద్రంలో అన్నపూర్ణ కాశీవిశ్వేశ్వర స్వామి దేవాలయంలో ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం అంగరంగ వైభవంగా కాశీ విశ్వేశ్వర స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. చివరి రోజు కావడంతో ఉదయం అగ్నిగుండాలు, లంకా దహనం, మధ్యాహ్నం గోపాలకాల్వలు, సాయంత్రం పాచి బండ్లు గ్రామంలోని వీధుల గుండా తిరుగుతూ గంగాదేవి దర్శనానికి వెళ్లి గంగ స్నానం చేసి తిరిగి గ్రామానికి చేరుకున్నాయి. చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకొని, ఆశీస్సులు అందుకొని గ్రామప్రజలు వెళ్లిపోయారు.

వెంకటేశ్వర స్వామి జాతర



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

మండల పరిధిలోని హనుమంత రావుపేట్ గ్రామంలో ప్రసిద్ధి చెందిన దేవాలయం వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవంలో సోమవారం ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొని, ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకి శాలువాతో సన్మానించి ఆశీర్వదించారు. అనంతరం గ్రామానికి చెందిన బేగరీ రాముల కుమారుడికి నవోదయ పరీక్షలు సీటు వచ్చిన సందర్భంగా పిల్లాడిని అభినందించి పిల్లాడి చదువుకు, బుక్స్‌లకు అవసరాల ఖర్చులకోసం కొంత మొత్తం డబ్బును అందించారు. మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, మాజీ వైస్ చైర్మెన్ దారం శంకర్ సెట్, వినోద్ పాటిల్, పాల్గొన్నారు.

పరిచయమే లేని "ములాఖత్"

విద్యార్థుల ఆందోళనలు, ర్యాలీలు, అరెస్టులతో కొన్ని రోజులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. 400 ఎకరాల వర్సిటీ భూములు కాపాడుకుంటాం అంటూ విద్యార్థులు ఆందోళన బాట పట్టారు.

ఆ ప్రాంతానికి వెళ్లే దారిలో పోలీసుల బారికేడ్లు, పికెట్ నడుమ జేసీబీలు పెట్టి పనులు చేస్తున్నాయి. పోలీసుల నిర్బంధంతో ఇప్పటికే పెద్ద సంఖ్యలో చెట్లు, వృక్షాలను కూల్చేశారు. భూమిని చదును చేసే పనులు చకచకా సాగుతున్నాయి. రాత్రిళ్లు పనులు చేస్తుండటంతో నెమళ్లు, జింకలు పరుగు పెడుతూ అరుస్తున్నాయి. జీవవైవిద్యాన్ని ధ్వంసం చేసే పనుల వల్ల జింకలు, నెమళ్ల పెద్దసంఖ్యలో తమ నివాసం కోల్పోతున్నాయి. ఇదంతా అక్కడి విద్యార్థులను కలచి వేస్తోంది. మేం పోరాడేది మా కోసం, మా భవిష్యత్తు తరాల కోసం అంటూ ఆందోళనకు దిగారు. అందులో పీహెచ్డీ స్కాలర్ కంప్యూటర్ సైన్స్ చదువుతున్న రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన కామ్రేడ్ ఎర్రం నవీన్ ప్రస్తుతం ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్‌గా ఉన్నాడు.

యూనివర్సిటీ భూములను అమ్మకూడదంటూ విద్యార్థులు చేస్తున్న ఆందోళనలో పోలీస్ అధికారులకు గాయాలయ్యాయనే నెపంతో టీజీఐఐసీ (తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్) అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎర్రం నవీన్‌ను అరెస్టు చేసి సంగారెడ్డి సెంట్రల్ జైలులో నిర్బంధించారు.

నవీన్‌ను సంగారెడ్డి సెంట్రల్ జైలుకు తీసుకొచ్చిన నేపథ్యంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శిగా ఉన్న గొల్లపల్లి జయరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్, జిల్లా కమిటీ సభ్యులు కష్ట బందంగా వెళ్ళి సెంట్రల్ జైలులో ఉన్న ఎర్రం నవీన్‌ను ములాఖత్ కావడం కోసం 2025 ఏప్రిల్ 1న వెళ్లాం. జైల్ ఆవరణంలోకి అడుగు పెట్టాము. అప్పటి వరకు ఎర్రం నవీన్ ఎలా ఉంటాడు..? ఎవరీ ఎర్రం నవీన్.. ? అనే సందేహం మాలో ఉంది. ఆయన గుర్తు పట్టాలని పార్టీ జిల్లా కార్యదర్శి జయరాజు మెడలో "ఎర్ర కండువ" వేసుకున్నాడు. రెండున్నర గంటల నిరీక్షణ అనంతరం మాకు ఎర్రం నవీన్‌ను ములాఖత్ అయ్యే అవకాశం వచ్చేసింది.

జైల్లో ములాఖత్ అయ్యే స్థలానికి చేరుకున్నాము. బహుశా నవీన్ మా కోసం ఎవరో తన వాళ్లే వచ్చారు అనే అనుకున్నాడు. అప్పటి వరకు తన వాళు ..తను గుర్తుపట్టిన వాళ్లెవరూ అక్కడ లేరు అనే నిరాశ మొహంతో చూస్తున్నాడు. ఎర్రటి కండువతో పార్టీ జిల్లా కార్యదర్శి జయరాజు, పిడికిలి బిగించి "లాల్ సలాం" అనే సైగలతో మానిక్ కొద్దిసేపు ఒకర్ని ఒకరు చూసుకొని వీళ్ళే నా కోసం వచ్చి ఉండొచ్చు అని నవీన్‌కి అర్థం అయింది. ఇంతలోనే జైలు సిబ్బంది నవీన్‌కి ఫోన్ ద్వారా మాట్లాడు అని చెప్పి ఫోన్ కలిపాడు. నేను జయరాజు పార్టీ జిల్లా కార్యదర్శి సంగారెడ్డి అని, ఆ తర్వాత కార్యదర్శి వర్గ సభ్యులు మానిక్ నేను అని ఇద్దరు కలిసి నవీన్‌తో మాట్లాడారు. ఆందోళనలు, అరెస్టుల నేపథ్యంలో ప్రభుత్వం ప్రస్తుతం ఏమనుకుంటుంది..? బయట ఏం నడుస్తుంది..? పోరాటం ఏ విధంగా ఉంది..? అని తెలుసుకున్నాడు నవీన్. కొన్ని నంబర్లు ఇచ్చి ఈ నెంబర్లకు నా సమాచారాన్ని చేరవేయండి అని అన్నాడు. అలాగే నాకు చిన్న పిల్లలు ఉన్నారన్నా... వాళ్ల నిత్యం గుర్తొస్తున్నారు అని ఉబికి వస్తున్న కన్నీళ్ల కారుస్తూ చెప్పాడు. వాళ్లకు నేను బాగున్నాను అని నా భార్యకు తెలియజేయండి అని అడిగిన మాటలు నన్ను తీవ్రంగా కలిసి వేసాయి. బెయిల్ విషయం ఏమైనా ప్రాసెస్ చేస్తున్నారా అనే విషయాన్ని మీరు ఫాలో అప్ చేయండి, ఏదేమైనా మీరు రావడం నాకు ధైర్యాన్ని ఇచ్చిందన్న అంటూ పిడికిలి బిగించి అలా లోపలికి వెళ్ళిపోయాడు ఎర్రం నవీన్.




విప్లవ ప్రయాణంలో తోబుట్టువులు.. రక్తసంబంధీకుల కంటే మన ఉద్యమ బంధం ఎంతో విలువైనది మిత్రమా..!

- కృష్ణ. సీపీఎం సంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు

అక్రమ అరెస్టులు చేస్తే ఊరుకునేది లేదు

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బత్తుల అభిషేక్ భాను



నవతెలంగాణ-సిద్దిపేట

నియంతలాగా వ్యవహరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి నిర్బందాన్ని ప్రయోగిస్తూ, అక్రమ అరెస్టులు చేస్తే ఊరుకునేది లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అభిషేక్ భాను అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఉదయం లేవకముందే విద్యార్థి నాయకులను ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టు చేయడం రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరి ని మార్చుకోవాలని, రాష్ట్రంలోని గత ప్రభుత్వం ప్రజా స్వామ్యాన్ని లేకుండా చేసిందని, నియంతృత్వాన్ని, అహం కారాన్ని ప్రదర్శించిందని ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి ఇప్పు డు అంతకంటే ఎక్కువగా రాష్ట్రంలో నిర్బందాన్ని, అహం కారన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. యూనివర్సిటీ భూములను ప్రభుత్వం తీసుకోవద్దని, భూముల రక్షణ కోసం అడ్డుకుంటున్న విద్యార్థులను అరెస్టు చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరారు.

రాజకీయ భీష్మ పితామహుడు మహల్ సుభాష్ గుప్తా



నవతెలంగాణ-జహీరాబాద్

రాజకీయ భీష్మ పితామహుడు మాజీ మున్సిపల్ చైర్మెన్ మహంకాల్ సుభాష్ గుప్తా అని టీజీఐడీసీ మాజీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్ అన్నారు. సోమవారం రాత్రి సుభాష్ గుప్తా జన్మదిన సందర్భంగా తన కార్యాలయంలో కేక్ కట్ చేసి పూలమాలతో సన్మానిం చారు. అనంతరం జరిగిన కార్య క్రమంలో ఆయన మాట్లాడు తూ.. జహీరాబాద్ పట్టణ అభివృ ద్ధికి ఆయన చేసిన కృషి ఎంతో అభినందనీ యమన్నారు. రెండు పర్యాయాలు మున్సిపల్ చైర్మెన్‌గా విజయవంతంగా జహీరాబాద్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేశారన్నారు. రాజకీయ భీష్మ పితామహునిగా ఎంతో మందికి రాజకీయ అభ్యున్నతి ఎంతో కృషి చేశారన్నారు. నేటికీ జహీరాబాద్ పట్టణంలో ఏ మూలలో ఏ సమస్యలు ఉన్నాయో వాటన్నింటిని సుదీర్ఘంగా గుర్తిస్తున్నటువంటి వ్యక్తి అన్నారు. ఆయన ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులను ఆస్వాదించి జహీరాబాద్ నియోజకవర్గంలో పాటు పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, రంగా అరుణ్ కుమార్, బి.సతీష్, నాగిరెడ్డి, నరసింహులు, రామచందర్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే సన్నబియ్యం



నవతెలంగాణ-కోహెడ : రేషన్‌కార్డు లబ్దిదా రులకు కేంద్రమే సన్నబి య్యం పంపిణీ చేస్తుందని.. రాష్ట్ర ప్రభుత్వం తామే చేస్తున్నా మని గొప్పలు చెప్పు కుంటుం దని బీజేపీ మండ ల అధ్యక్షు డు జాలిగాం రమేష్ ఎద్దేవా చేశారు. మంగళవారం మం డల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 'అత్త సొమ్ము అల్లుడు దానం' చేసినట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వ తీరు ఉందన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఒక కేజీ బియ్యానికి ఒక్క రూపాయి మాత్రమే చెల్లించి మేమే ఇస్తున్నామని గొప్పలు చెప్పుకున్న ప్రజలు నమ్మలేదని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడ అదే గొప్పలు చెప్పడానికే ప్రయత్నం చేస్తుందన్నారు. సన్నబియ్యానికి కేంద్రం ఒక కేజీకి రూ.40 చెల్లిస్తే, రాష్ట్ర ప్రభుత్వం ఒక కేజీకి రూ.10 మాత్రమే చెల్లిస్తుందని విమర్శించారు.



నవతెలంగాణ-గుమ్మడిదల : రాష్ట్రంలో కేంద్ర ప్రభు త్వ సహకారంతోనే అర్హులైన రేషన్ కార్డ్ లబ్ధిదారులకు సన్నబియ్యం ఇవ్వనున్నట్లు బీజేపీ మండలాధ్యక్షుడు కావ లి ఐలేష్ అన్నారు. మంగళ వారం విలేకరులతో మాట్లా డు తూ.. రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తున్నట్లు చెప్పుకోవడంతోపాటు కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలతోనే సన్న బియ్యం ఇస్తున్నట్లు ప్రజా క్షేత్రంలో తెలియజేయాలన్నారు. ఇప్పటివరకు ఇచ్చినటువంటి దొడ్డు బియ్యం ప్రజలు తినకుండా వాటిని దళారులకు అమ్ముకునే వారన్నారు. సామాన్య ప్రజలు సన్నబియ్యాన్ని తినాలనే మంచి సంకల్పంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలందరికీ కేంద్ర భాగస్వామ్యం ఉందని తెలియజే యాలని సూచించారు. ప్రతి రేషన్ కార్డుపై ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోను ముద్రించాలన్నారు.

సీతారాముల కళ్యాణ వార్షికోత్సవానికి హాజరు కావాలని హరీశ్‌రావుకు ఆహ్వానం



నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని రాంపూర్ గ్రామం లో గల శ్రీ సీతారాముల కళ్యాణ వార్షికోత్సవానికి హాజరు కావాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుకు ఆయన నివాసం లో ఆహ్వాన శుభ పత్రికను మంగళ వారం అందించారు. రాంపూర్ గ్రామ ంలో ఈనెల 8 నుంచి 13 వరకు శ్రీ సీతారామ చంద్ర స్వామి వార్షికోత్సవం సందర్భంగా ఐదు రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిం చనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని రామాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆయన్ను కోరారు.

యువత సాధించే విజయాలతో గ్రామాలకు మంచిపేరు

- మాజీ సర్పంచ్ ఐలయ్య
- ఆర్మీకి ఎంపికైన యువకులకు సన్మానం



నవతెలంగాణ-బెజ్జంకి

యువత సాధించే విజయాలే గ్రామాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తాయని.. కాబట్టి అందరూ చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థాయికి ఎదగాలని మాజీ సర్పంచ్ జెల్లా ఐలయ్య సూచించారు. మండల పరిధిలోని రేగులపల్లి గ్రామానికి చెందిన యువకులు అరవింద్, రాఘవేంద్ర ప్రసాద్ కేంద్ర ప్రభుత్వ ఆర్మీ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం ఆ యువకులను మాజీ సర్పంచ్ జెల్లా ఐలయ్య, మాజీ ఎంపీటీసీ మహేందర్‌రెడ్డి శాలువా కప్పి సన్మానించి అభినందిం చారు. ఉద్యోగాలు సాధించిన యువకులు గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని మాజీ సర్పంచ్ ఐలయ్య సూచించారు.

మహిళలు ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలి

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



మహిళలు మౌనం వీడి ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సిద్దిపేట సీపీ డాక్టర్ బి.అనురాధ అన్నారు. పోలీస్ శాఖ మహిళల, పిల్లల రక్షణకు పెద్దపీట వేస్తుందన్నారు. ర్యాగింగ్, ఇవిటీజింగ్ ఏదైనా అవమానానికి గురయితే వెంటనే జిల్లా షీటీమ్ వాట్సాప్ నెంబర్ 8712667434కు కాల్ చేయాలన్నారు. మార్చి నెలలో 48 మంది ఈవ్ టీజర్స్‌ను పట్టుకొని కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు. 48 ఈ పెట్టి కేసులు నమోదు చేశామన్నారు. ఎవరైనా వేధించినా, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడినా.. ఉద్దేశపూర్వకంగా వెంబడించినా వెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434కు గానీ, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100కు గానీ ఫోన్ చేయాలని సూచించారు. పోక్సో, లైంగిక వేధింపులకు గురైన మహిళలకు, బాలికలకు భరోసా సెంటర్ భరోసాను ఇస్తుండగా, మహిళ లకు స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ అండగా నిలుస్తుందన్నారు.

సన్నబియ్యం పంపిణీ ప్రారంభం



నవతెలంగాణ-బెజ్జంకి

తెల్లరేషన్ కార్డుదారులకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం పంపిణీని మండల పరిధిలోని దేవక్కపల్లి గ్రామంలో గల రేషన్ దుకాణంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మంగళ వారం ప్రారంభించారు. ఏఎంసీ చైరెన్ పులి క్రిష్ణ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, నాయకులు జంగిటి సంజీవ రెడ్డి, గ్రామస్తులు హజరయ్యారు.

రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-నంగునూరు

రాజీవ్ యువ వికాస దరఖాస్తుల గడువును ఏప్రిల్ 14 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని.. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ చెలికాని యాదగిరి యాదవ్ సూచించారు. మండల కేంద్రంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఈ పథకం అందేలా ప్రభుత్వ దరఖాస్తు గడువు తేదీని పెంచిందన్నారు. తెల్ల రేషన్‌కార్డు కలిగి ఉన్నవారికి ఆదాయ ధృవీకరణ పత్రం అవసరం లేదని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలు, పురుషులకు ఒక్కొక్కరికి రూ.4 లక్షలకు తగ్గకుండా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించనుందని తెలియజేశారు. 18 ఏళ్ల నుంచి 55 ఏళ్ళు కలిగిన వారు ఈ పథకానికి అర్హులన్నారు.

సూర్యవర్మకు పలువురి సన్మానం

నవతెలంగాణ-సిద్దిపేట



నూతనంగా నియమితులైన సిద్దిపేట జిల్లా ఆర్టీఏ (రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ) మెంబెర్ డాక్టర్ సూర్య వర్మను మంగళవారం పలువురు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. కాంగ్రెస్ నాయకులు చక్రధర్ గౌడ్, కొండపాక నాయకులు సాయిబాబా, చిన్నకోడూర్ కి చెందిన నాయకులు సూర్య వర్మను శాలువాలతో సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పేదలకు వరం



నవతెలంగాణ-గజ్వేల్

ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పేదలకు ఓ వరం లాంటిదని గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మెన్ మద్దూరి మల్లారెడ్డి అన్నారు. గజ్వేల్ పట్టణంలో పలు చౌక ధరల దుకాణాల్లో సన్న బియ్యం కౌంటర్లను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న సన్నబియ్యం నిర్ణయం చాలా మంచిదన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా సన్న బియ్యం పంపిణీ చేయలేదన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలందరికీ ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం పంపిణీ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గజ్వేల్ పట్టణంలో పలు చౌక ధర దుకాణాల్లో రేషన్ బియ్యం పేదలకు అందరికీ అందించడం శుభ సూచకమన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ డివిజన్ రేషన్ డీలర్ అధ్యక్షులు అజీజ్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా, మామిడి కృష్ణ, బుచ్చిరెడ్డి, రాజలింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సన్న బియ్యం పంపిణీ పట్ల హర్షం

నవతెలంగాణ-తొగుట



రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం చాలా గొప్ప విషయం అని మాజీ ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్కం స్వామి హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని లింగాపూర్ గ్రామంలో రేషన్‌కార్డు ఉన్న లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేడు తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీని ప్రారంభించడం గొప్ప విషయం అన్నారు. బియ్యం అక్రమార్కుల దోపిడికి సీఎం రేవంత్ రెడ్డి కళ్లెం వేసి సన్న బియ్యం పంపిణీ చేసి పేదోని కడుపు నింపుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ కార్డు లబ్దిదారులు, గ్రామస్థు లు తదితరులు ఉన్నారు.

బాధితురాలికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణం 9వ వార్డుకు చెందిన ఉడుగుల పూర్ణిమ అనారోగ్యంతో బాధపడుతూ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స చేసుకోగా అధిక మొత్తంలో ఖర్చు అయింది. ఈ విషయాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో రూ.37,500 సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు. అలా మంజూరు అయిన చెక్కును చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ కాటం మల్లేశం.. పూర్ణిమకు మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి పూర్ణిమ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడాల నాగరాజు, ఒగ్గు మల్లేశం, వెలుగల దుర్గయ్య, ఎర్ర మైసగల్ల గణేష్, తాటిపాముల పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

ఎండ తీవ్రత దృష్ట్యా పనివేళల్లో మార్పులు

నవతెలంగాణ-నంగునూరు

ఎండ తీవ్రత దృష్ట్యా పంచాయతీ కార్మికుల పని వేళలు మార్పు చేసినట్టు నంగునూర్ పంచాయతీ కార్యదర్శి వి.చంద్రకళ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎండలు ఎక్కువగా ఉన్నందున ఉదయం 5 గంటల నుండి 11 గంటల వరకు.. మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పని చేయాలని సూచించారు. ఎండాకాలంలో కాబట్టి.. తల మీద కాటన్ టవల్ చుట్టుకుని, స్టీల్ బాటిల్‌లో 1 లీటర్ మంచి నీళ్లలో కొంచెం ఉప్పు, కొంచెం చక్కెర, నిమ్మకాయ కలిపిన నీటిని వెంట తీసుకుని రావాలని కోరారు.

అక్రమ ఇసుక వాహనం.. జేసీబీ పట్టివేత

నవతెలంగాణ-బెజ్జంకి





మండల పరిధిలోని గుగ్గిల్ల గ్రామ శివారులో జేసీబీ యంత్రం సహాయంతో అక్రమ ఇసుకను తరలించేందుకు సిద్ధమైన వాహనాన్ని మంగళ వారం టాస్క్‌ఫోర్స్ అధికా రులు పట్టుకున్నట్టు ఏఎస్ఐ శంకర్ రావు తెలిపారు. పట్టుబడిన వాహనం, జేసీబీ యంత్రాన్ని పోలీస్ స్టేషనుకు తరలించి కేసు నమోదు చేసినట్టు చెప్పారు.

పేదింటి పెద్ద సదువు..

నిరుపేద కుటుంబం.. చదువుకు కాలేదు ఆటంకం



"చదువుకు పేదరికం అడ్డంకి కాదు.. సంకల్పానికి చిత్తశుద్ధి తోడైతే అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే ఉన్నత స్థానానికి ఎదగవచ్చు. నంగునూరు మండల కేంద్రానికి చెందిన దేవులపల్లి పరశురాములే ఇందుకు నిదర్శనం. తనను చదివించేందుకు తల్లిదండ్రులు పడుతున్న శ్రమను గుర్తు చేసుకుంటూ పరశురాములు చదువును ఇష్టంగా మార్చుకున్నాడు. సంకల్పం ఉంటే ఉన్నత స్థానానికి ఎదగడం సులభమని నిరూపించాడు. కష్టాలను ఎదురీది చదువుకుని, రెండు బ్యాచిలర్ డిగ్రీలను రెండు పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీలను పొందాడు. రెండు ఉద్యోగాలకు అర్హత సాధించాడు. దీనిలో తనకి ఇష్టమైన ఉపాధ్యాయ వృత్తిలో చేరి, ఉద్యోగం చేస్తూనే తాజాగా అర్థశాస్త్రంలో డాక్టరేట్ డిగ్రీని అందుకున్నాడు." నవతెలంగాణ ప్రత్యేక కథనం

- ఆర్థిక విశ్లేషణపై ఆధిపత్యమే అందుకు నిదర్శనం
- ఆదర్శంగా నిలుస్తున్న పరశురాములు జీవితం..
- సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలపై ఆర్థిక విశ్లేషణకు డాక్టరేట్

నవతెలంగాణ-నంగునూరు



సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన దేవులపల్లి లక్ష్మి-కనకయ్యలది నిరుపేద కూలీ కుటుంబం. వ్యవసాయ కూలీలు అయిన ఈ దంపతులు.. తమకున్న రెండెకరాల భూమిలో వ్యవసాయం చేసుకుంటూ మిగతా సమయంలో కూలీ పనికి వెళుతుంటారు. వీరికి ఐదుగురు సంతానం. వీరి మూడో కుమారుడైన దేవులపల్లి పరశురాములును.. ప్రాథమిక పాఠశాలలో మూడో తరగతి చదువుతున్నప్పుడు ఉపాధ్యాయుల సహాయంతో నంగునూరులోని వెనుకబడిన తరగతుల విద్యార్థుల వసతి గృహంలో చేర్చారు. పరశురాములు అక్కడే ఉంటూ 2004లో పదో తరగతి పూర్తి చేశారు. నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2004-06లో ఇంటర్మీడియట్ చదివారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2006- 09లో డిగ్రీ పూర్తి చేశారు. పై చదువుల కోసం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంఏ ఎకనామిక్స్ ఎంట్రెన్స్ రాసి 2009లో రాష్ట్రస్థాయిలో 13వ ర్యాంకు సాధించారు. దాంతో ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాలలో ఎం.ఏ (ఆర్థిక శాస్త్రం)లో చేరారు. ఎమ్ఏ మొదటి సంవత్సరం పరీక్షలు 2010లో రాశారు. అదే సంవత్సరం జరిగిన బీఈడీ ప్రవేశ పరీక్షలో ర్యాంక్ రావడంతో బీఈడీ చదివారు. 2011లో బీఈడీ పూర్తి చేశారు. తిరిగి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎమ్ఏ రెండో సంవత్సరంలో చేరి 2012లో ఎం.ఏ.(ఆర్థిక శాస్త్రం) పూర్తి చేశారు. వెంటనే 2013లో డిగ్రీ కళాశాల ఉపన్యాసకుల ఎంపికలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) వేతన స్కేల్ కోసం నిర్వహించే రాష్ట్ర అర్హత పరీక్ష(సెట్)లో అర్హత సాధించారు. అదే సంవత్సరం పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎం.ఏ.(చరిత్ర) ప్రవేశ పరీక్షలో 33వ ర్యాంక్ సాధించారు. దాంతో ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాలలోఎం.ఏ.(చరిత్ర) చదివి 2015లో ఉత్తీర్ణులయ్యారు. తర్వాత ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్‌బిలో చేరి న్యాయ విద్యను అభ్యసిస్తూ పీహెచ్‌డి ప్రవేశ పరీక్ష రాశారు. ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించడంతో న్యాయ విద్యను మధ్యలో ఆపి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డిలో చేరారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ డైసీ ఆధ్వర్యంలో అర్థశాస్త్రంలో పీహెచ్‌డి ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిర్వహించే పోటీ పరీక్షలకు హాజరయ్యారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు నియామకం కోసం నిర్వహించిన పోటీ పరీక్షలో 90 మార్కులు సాధించారు. దాంతో పంచాయతీ కార్యదర్శి కొలువు దక్కించుకు న్నారు. అదే సమయంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టీఆర్టీ) రాశాడు.టీఆర్టి ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్(సాంఘిక శాస్త్రం)గా ఎంపికయ్యారు. పరశురాములు ప్రస్తుతం సిద్దిపేట జిల్లా, ములుగు మండలంలోని సింగన్న గూడ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (సాంఘికశాస్త్రం)గా విధులు నిర్వహిస్తున్నాడు. స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూనే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ డైసీ ఆధ్వర్యంలో అర్థ శాస్త్రంలో పీహెచ్‌డిలో భాగంగా అన్ ఎకనామిక్ అనాలసిస్ ఆఫ్ ఎంఎస్ఎంఈ(మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్) ఇన్ తెలంగాణ స్టేట్(తెలంగాణ రాష్ట్రంలో సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల ఆర్థిక విశ్లేషణ) అనే అంశంపై పరిశోధన చేశారు. పరిశోధన అనంతరం పరశురాములు సమర్పించిన సిద్ధాంత వ్యాసానికి ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్‌డిని ప్రకటించింది. త్వరలో జరిగే విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా పీహెచ్‌డి పట్టాను అందుకోనున్నారు.

చిత్తశుద్ధి ఉంటే ఏదైనా సాధ్యమే

చిత్తశుద్ధితో కృషి చేస్తే ఏదైనా సాధ్యమే. నా లక్ష్యం గ్రూప్ - 1, సివిల్స్ సాధించడమే. అమ్మానాన్న రెక్కల కష్టమే నా విజయానికి మూల కారణం. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడానికి వారే నాకు స్ఫూర్తి.

-పరశురాములు



ఉపాధి పనిని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-అక్కన్నపేట



ఉపాధి హామీ పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీఓ జయదేవ్ అన్నారు. అక్కన్నపేట మండలం గౌరవెల్లిలో ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటస్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన మంగళ వారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ కూలీని రూ.307గా చేశాయన్నారు. ఉదయాన్నే పనులకు వచ్చి తొందరగా ముగించుకొని వెళ్లాల న్నారు. ఎండలు ఎక్కువయ్యాయి కాబట్టి కూలీలు జాగ్రత్తలు పాటించాలన్నారు. అలాగే పనిచేసే దగ్గర మంచినీరు, ప్రాథమిక చికిత్స, నీడన ఉండడానికి టెంట్లు ఉన్నాయా లేదా అని కూలీలని అడిగి తెలుసుకున్నారు. అన్ని సౌకర్యాలు ఉన్నాయని, మాకు లెవలింగ్స్ పనులు ఎక్కువగా ఇవ్వాలని కూలీలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్స్ ఉమేష్, వినోద్, కార్యదర్శి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

మురికి కాలువలొద్దు.. దుర్వాసన తేవొద్దు

- మురికికాలువ తవ్వకం పనులను అడ్డుకున్న మహిళలు
- యంత్రం, ట్రాక్టర్లతో తిరిగివెళ్లిన గుత్తేదారు

నవతెలంగాణ-బెజ్జంకి



అంతర్గత మురికికాల్వంటూ నిర్మించి మురుగు నీరు రోడ్డుపై పారిస్తున్నారని.. ఆ మురుగు నీరు దుర్వాసన వెదజల్లుతోందని మండల కేంద్రానికి చెందిన మహిళలు వాపోయారు. 'మాకు మురికి కాలువలొద్దు.. దుర్వాసన తేవొద్దు' అంటూ మంగళవారం రోజున నూతన మురికి కాలువల నిర్మాణానికి వచ్చిన గుత్తేదారుకు మొరపెట్టుకున్నారు. జేసీబీ యంత్రం, ట్రాక్టర్ల సాయంతో మురికికాలువ తవ్వకం పనులు చేపట్టడానికి గుత్తేదారు యత్నించగా మహిళలు అడుకుని అభ్యంతరం తెలిపారు. దాంతో యంత్రం, ట్రాక్టర్లతో గుత్తేదారు తిరిగి వెళ్లిపోయారు. మురికి కాల్వల వల్ల ప్రజలు అనారోగ్య భారిన పడుతున్నారని.. ఇంకుడు గుంతల ఏర్పాటుకు అధికారులు చొరవచూపాలని విజ్ఞప్తి చేశారు.



మహిళలే వద్దంటున్నారు : బాలయ్య,గుత్తేదారు.

సంబంధిత అధికారులు, అధికార పార్టీ నాయకులు మురికికాలువ నిర్మాణం త్వరితగతిన చేపట్టాలని ఒత్తిడి చేస్తున్నారు. మురికికాల్వ నిర్మాణానికి పనులు చేపడుతామని వస్తే మహిళలు వద్దంటున్నారు. ప్రభుత్వం ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తుంటే వద్దంటున్నారు. అధికారుల నిర్ణయం ప్రకారం వ్యవహరిస్తాను.

హామీలన్నీ అమలు చేస్తాం

నవతెలంగాణ-గజ్వేల్



దశలవారీగా హామీలన్నీ అమలు చేస్తున్నామని గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్ అన్నారు. సన్న బియ్యం పంపిణీ చేస్తామని ఎన్నికల ముందు వచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకున్నారన్నారు. గజ్వేల్ పట్టణంలో పలు షాపుల్లో సన్న బియ్యం పంపిణీని మంగళ వారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కడిగా అమలు చేస్తున్నామన్నారు. గతంలో ఐదు రూపాయలకు కిలో బియ్యం ఉండగా.. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైయస్ రాజశేఖర్ రెడ్డి రెండు రూపాయలు బియ్యం ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలోనే తలసరి నాలుగు కిలోలు ఉన్న బియ్యాన్ని ఆరు కిలోలు చేసినట్టు గుర్తు చేశారు. ప్రస్తుతం సన్న బియ్యం పంపిణీ కూడా కాంగ్రెస్ ప్రభుత్వ ఘనతే అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, అజ్గార్, రమేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి డప్పు గణేష్ సత్యం అరుణ్, శ్రావణ్, శివులు దయ్యాల యాదగిరి, కిష్ట రెడ్డి, అమజాత్ పాల్గొన్నారు.

రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని రేషన్ డీలర్ గొరిట్యాల సునంద శ్రీనివాస్ షాప్ వద్ద మంగళవారం రేషన్‌కార్డు లబ్దిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ ఛైర్మన్ బోయిని నిర్మల జయరాజ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంత్రి పొన్నం ఆదేశాల మేరకు సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజా అవసరాలను దృష్టిలోకి తీసుకొని ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేఖ, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ భీంరెడ్డి తిరుపతిరెడ్డి, డైరెక్టర్ గాదాసు రాజేందర్, మండల రెవెన్యూ పరిశీలకులు గడ్డం సురేందర్, మాజీ సర్పంచ్‌లు దొమ్మాట జగన్ రెడ్డి, గొరిట్యాల లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బందెల బాలకిషన్, వేల్పుల వెంకటస్వామి, ముంజ తిరుపతి, గోవిందు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

8న సిద్దిపేటలో నందిని సిధారెడ్డి కథా సంపుటి

'బందారం కథలు' పుస్తకావిష్కరణ సభ

నవతెలంగాణ-సిద్దిపేట



ప్రాఖ్యత కవి, రచయిత, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు డాక్టర్ నందిని సిధారెడ్డి రచించిన కథా సంపుటి 'బందారం కథలు' పుస్తకావిష్కరణ సభ ఈనెల 8న సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో జరుగుతుందని మంజీరా రచయితల సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో కార్యక్రమ ఆహ్వాన పత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం మంజీరా రచయితల సంఘం అధ్యక్షులు కె. రంగాచార్య, ప్రధాన కార్యదర్శి సిద్దంకి యాదగిరి, ప్రముఖ రచయిత పప్పుల రాజిరెడ్డి, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు పొన్నాల బాలయ్య గౌరవ అధ్యక్షులు తోట అశోక్, తెలంగాణ వికాస సమితి అధ్యక్షులు నందిని భగవాన్‌రెడ్డి, కవి గంభీర్ రావుపేట యాదగిరి, మరసం ఉపాధ్యక్షులు అలాజ్ పూర్ శ్రీనివాస్, కవి మధుసూదన్ రెడ్డిలు మాట్లాడుతూ.. ప్రఖ్యాత రచయిత, కవి డాక్టర్ నందిని సిధారెడ్డి కవిగా సాహిత్య ప్రపంచం లో తనదైన చెరగని ముద్ర వేశాడన్నారు. ఆయన స్వగ్రామమైన బందారంలో తన జీవిత అనుభవ సారాన్ని కథలు గా రూపొందించి ' బందారం కథలు' పేరిట వెలువరించారన్నారు. ఆ కథా సంపుటి ఆవిష్కరణ సభ సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న జరుగుతుందన్నారు. ఈ సభకు ప్రముఖ పత్రికా సంపాదకులు కె. శ్రీనివాస్ ముఖ్యఅతిధిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరి స్తారన్నారు. సభలో ప్రముఖ గాయకుడు, కవి, శాసన మండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్ ఆత్మీయ అతిధిగా హాజరావుతారని తెలిపారు. రచయిత వి.శంకర్ పుస్తక పరిచయం చేస్తారన్నారు. సభలో ప్రముఖ రచయితలు తైదల అంజయ్య, పొన్నాల బాలయ్య, సిద్దెంకి యాదగిరి తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో సాయంత్రం 4:30 కి ఈ సాహిత్య సభ ప్రారంభం అవుతుందని కవులు, రచయిత లు, సాహిత్య కారులు, గాయకులు, కళాకారులు సభకు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

గజ్వేల్ ప్రభుత్వాసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం

- సమయపాలన పాటించని డాక్టర్లు
- ఎమర్జెన్సీలో పట్టించుకోని సిబ్బంది
- వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్లయ్య డిమాండ్



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌లోని జిల్లా ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, నర్సులు సకాలంలో విధులకు హాజరు కాకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని.. దాంతో ఆసుపత్రికి వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ఆరోపించారు. నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈమేరకు సంబంధిత శాఖా అధికారులకు మంగళ వారం వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గజ్వేల్ పట్టణంలోని జిల్లా ఆసుపత్రిలో ఉదయం 10 గంటలు దాటినా డాక్టర్లు రావడం లేదన్నారు. ఎమర్జెన్సీలో డాక్టర్లు, నర్సులు సరిగా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పేద ప్రజలు, వృద్ధులు వైద్యం కోసం ఆసుపత్రికి వస్తే సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నారన్నారు. పైగా డాక్టర్లు, నర్సులు, హౌస్‌కీపింగ్ సిబ్బందితో బెదిరింపులకు పాల్పడుతూ ప్రజలను ఆసుపత్రి నుంచి పంపిస్తున్నా రన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం 6 గంటల నుండి 9:30 వరకు ఎమర్జెన్సీ అవసరం ఉండి హాస్పిటల్‌కి వెళ్తే ఓపికి వెళ్లాలని చెబు తూ బెదిరిస్తున్నారన్నారు. అక్కడున్న సిబ్బంది ఫోన్లో కాలయాపన చేస్తున్నారు తప్పా.. కనీసం బిపి, పల్స్ చూడని పరిస్థితి ఉందన్నారు. గతంలో ఐలయ్య అనే ఎనిమిదేండ్ల బాబును ఉదయం ఏడు గంటలకు ఆసుపత్రికి తీసుకువస్తే ఓపీలోకే తీసుకెళ్లాలని చెప్పారన్నారు. దాంతో అరగంట పాటు గొడవ పెట్టుకొని సూపరింటెండెంట్‌తో మాట్లాడితే తప్పా..ఆ బాబుని చూడని దుస్థితి ఉన్నదన్నారు. అదేవిధంగా ఆర్.శ్రీనివాస్ అనే నడవలేని స్థితిలో ఉన్న పేషంటును తీసుకెళ్లగా.. కనీసం ఎమర్జెన్సీలోనికి రానివ్వకుండా హౌస్ కీపింగ్ వర్కర్‌ను అడ్డుకొని ఓపి లోకి తీసుకెళ్లాలని బెదిరిస్తున్నారన్నారు. అక్కడికి వెళ్లాక గంట అయినా డాక్టర్ లేని పరిస్థితి ఉందన్నారు. ఇదే విధంగా ప్రతిరోజు జరుగుతున్నదని.. మధ్యాహ్నం ఎవరైనా వెళ్తే కనీసం చూడకుండానే రేపు ఉదయం ఓపికి రావాలంటూ తిరిగి పంపిస్తున్నారని మండిపడ్డారు. కనీస పరమైన మందులు ఇవ్వడం లేదన్నారు. డాక్టర్లు, నర్సులు ఫోనులో నిమగ్నమై వైద్యం కోసం వచ్చిన ప్రజలను పట్టించుకోవడం లేదన్నారు. కొద్దిమంది నర్సులు కాలయాపన చేస్తూ సంబంధం లేనట్టుగా వ్యవహరిస్తూ ట్రైనింగ్ విద్యార్థులతో పని చేయిస్తున్నారన్నారు.సమయపాలన పాటించని డాక్టర్లపై, రోగులను పట్టించు కోని నర్సులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాం డ్ చేశారు. వైద్యులు, నర్సుల తీరు మారకపోతేఆస్పత్రి ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలోసీపీఐ(ఎం) మండల కార్యదర్శిరంగారెడ్డి పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించొద్దు

నవతెలంగాణ-సిద్దిపేట



నంగునూర్ మండలం ముండ్రాయి గ్రామంలోని చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించొద్దని.. ఆ విగ్రహం చుట్టూ సర్కిల్ ని ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం అవిలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ముండ్రాయిలో 2009లో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అప్పటినుండి ఇప్పటివరకు ఎలాంటి సంఘటనలు జరగలేదనీ, ఇప్పుడు కూడా విగ్రహాన్ని తరలి ంచకుండా, విగ్రహం చుట్టూ సర్కిల్ ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు బాబురావు, మరియన్న, సంజీవ్, మల్లేష్, యాదగిరి, బాలరాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)నాయకుల ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

నవతెలంగాణ-మద్దూరు



కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్‌సీయూ భూములు అమ్ముకునేందుకు చూస్తోందని.. దానికి వ్యతిరేకంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా హెచ్‌సీయూ భూముల వద్ద ధర్నాకు వెళ్తున్న సీపీఐ(ఎం) నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికం అని పార్టీ మద్దూరు, దూల్మిట్ట, మండల కార్యదర్శులు ఎండి షఫీ, రాజులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ భూములను అమ్మేందుకు కుట్రలు చేస్తోందని ఆరోపించారు. హెచ్‌సీయూ భూములు విక్రయించొద్దని నిరసన వ్యక్తం చేసిన విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించి పోలీసులతో దాడులు చేయించడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ భూములను ప్రభుత్వమే రక్షించాలని హితవు పలికారు.

అంబులెన్స్‌లో ప్రసవం.. తల్లీబిడ్డా క్షేమం

నవతెలంగాణ-దౌల్తాబాద్



పురిటి నొప్పులు అధికమై 108 అంబులెన్స్‌లోనే ఓ గర్భిణీ ప్రసవించింది. అంబులెన్స్ సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి ప్రసవం జరిపగా.. తల్లీ బిడ్డా క్షేమంగా ఉన్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. మండల పరిధిలోని దొమ్మాట గ్రామానికి చెందిన ఓ మహిళకి పురిటి నొప్పులు రావడంతో కుటుంబీకులు 108 అంబులెన్స్‌కి సమాచారం అందజేశారు. దౌల్తాబాద్ 108 అంబులెన్స్ సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ భాను, పైలెట్ నర్సింలు అక్కడికి చేరుకొని గజ్వేల్ హాస్పిటల్‌కి తరలిస్తున్నారు. ఈ క్రమంలో మార్గ మధ్యంలోనే మహిళకి పురిటినొప్పులు అధికమవడంతో అంబులెన్స్ సిబ్బందే ప్రసవం చేశారు.. ఆమె ఆడబిడ్డకి జన్మనివ్వగా తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు. దాంతో వారిని గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా ఆ గర్భిణీ కుటుంబీకులు 108 అంబులెన్స్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. గర్భిణీలు అత్యవసర సమయంలో 108 సేవలను వినియోగించుకోవాలని ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్, జిల్లా కోఆర్డినేటర్ హరి రామకృష్ణ తెలిపారు.

పాలీసెట్, డీఈఈ సెట్‌లపై ఉచిత అవగాహన సదస్సు

నవతెలంగాణ-సిద్దిపేట

పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టణంలోని శ్రీనివాస థియేటర్‌కు ఎదురు వీధిలో గల ఎస్ఆర్‌కె డిగ్రీ కళాశాలలో ఈనెల 3న ఉదయం 10 గంటలకు పాలీసెట్ మరియు ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు డీఈఈ సెట్ లపై ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు చందు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ రామయ్య అకాడమీ గణిత అధ్యాపకులు డాక్టర్ గందే బాలరాజ్, వర్గల్ జూనియర్ కళాశాల అధ్యాపకులు కోటయ్య, ఉత్తమ ఉపాధ్యాయులు లక్ష్మయ్యచే ఉచిత అవగాహన సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఉచిత అవగాహన సదస్సును విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. వివరాలకు 9493899544ను సంప్రదించాలని కోరారు.

'యువ వికాసం'ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-గజ్వేల్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని డీబీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు కోరారు. ఈ సందర్భంగా మంగళవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. యువ వికాసం పథకం దరఖాస్తు తేదీ ఈనెల 5 వరకే ఉన్నప్పటికీ.. అర్హులందరికీ ఈ పథకం అందేలా ఈనెల 14 వరకు దరఖాస్తు గడువును ప్రభుత్వం పెంచిందన్నారు. ఈ పథకానికి ఎస్సీ,ఎస్టీ మైనార్టీలు, ఓబీసీలు అందరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ పథకంలో 75 స్కీంలు ఉన్నాయన్నారు.ఆధార్ కార్డ్, బ్యాంక్ ఖాతా బుక్,కులం ఆదాయం సర్టిఫికెట్, పాన్ కార్డ్, పాస్ ఫోటో, ఫోన్ నెంబర్‌తో మీ సేవాలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. స్వయం ఉపాధిపై ప్రభుత్వం చేపట్టిన ఈ పథకాన్ని అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

'అధికారుల అండదండతోనే ఇసుక మాఫియా'

నవతెలంగాణ-మద్దూరు



మద్దూరు, దూల్మిట్ట, మండలాల్లో అక్రమ ఇసుక రవాణా రెవెన్యూ, పోలీస్, అధికారుల అండదండలతోనే జరుగుతుందని బీజేవైఎం రాష్ట్ర నాయకులు సోగాల మనోజ్ కుమార్ ఆరోపించారు. ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు వాగుల్లో ఇసుకను తీసి భూగర్భ జలాలు అడుగంటే విధంగా చేస్తున్నారని మండిపడ్డారు. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాల్సిన రెవెన్యూ పోలీస్, అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. రెవెన్యూ పోలీస్, అధికారుల అండదండలతోటే ఇసుక మాఫియా జోరుగా సాగుతుందని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీజేవైఎం ఆధ్వర్యంలో ధర్నాలు చేస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు శీను, నరేష్, మహేష్, రాజు, పరుశరాములు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ నాయకుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-బెజ్జంకి



హైదారాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ భూముల పరిరక్షణకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటానికి.. తరలివెళ్లకుండా మండల ఎస్ఎఫ్ఐ నాయకులు బొమ్మిడి సాయికృష్ణ, మొడపల్లి మహేశ్‌ను పోలీసులు మంగళవారం ముందస్తు అరెస్ట్ చేశారు. పోలీస్ స్టేషనుకు తరలించారు. విశ్వవిద్యాలయ భూముల విక్రయ నిర్ణయాన్ని విరమించుకుని..అరెస్ట్ చేసిన విద్యార్థి నాయకులను బేషరుతుగా విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-జగదేవపూర్



జగదేవపూర్ గ్రామానికి చెందిన రాచకొండ బచ్చమ్మ ఇటీవలే మృతి చెందింది. ఈ విషయం తెలిసి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ద నాగరాజు మంగళవారం బచ్చమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందించారు. పరామర్శించిన వారిలో నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ మండల రజక, సంఘం నాయకులు రాచకొండ యాదగిరి, నర్సింలు, శ్రీనివాస్, బిఆరెస్ నాయకులు దాచారం కనకయ్య, బత్తిని శ్రీనివాస్ , బచ్చలి భాస్కర్, ప్రశాంత్, రాచకొండ సీతయ్య రాచమల్ల నర్సింహులు, సన్నీ , శ్రీకాంత్ , నవీన్ తదితరులున్నారు.

నేలపైనే విద్యుత్ వైర్లు




పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-మిరుదొడ్డి

మండలలోని లింగుపల్లి గ్రామానికి చెందిన కిచెన్ గంగయ్య అనే రైతు వ్యవసాయ బోర్ వద్ద విద్యుత్ వైర్లు పూర్తిగా నేలపైనే ఉన్నాయి. విద్యుత్ వైర్ల కోసం స్తంభం ఇవ్వాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని.. దాంతో వైర్లు నేలపైనే ప్రమాదకరంగా ఉన్నాయని రైతులు వాపోతున్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రిపూట పొలం వద్దకు వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పోవాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని విద్యుత్ వైర్ల సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

రూ.5లక్షలతో సీసీరోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండలంలోని దొమ్మాట గ్రామంలో రూ.5లక్షలతో సీసీరోడ్డు నిర్మాణ పనులకు తాజా మాజీ సర్పంచ్ కొమ్మెర పూజిత వెంకటరెడ్డి మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్‌రెడ్డి నిధుల నుంచి సీసీరోడ్డు నిర్మాణం కోసం గ్రామానికి రూ.5 లక్షలు మంజూరు చేశారన్నారు. గ్రామంలోని ఎండి అమ్మిరొద్దీన్ ఇంటి నుంచి చిన్నబుల్లి మల్లేశం ఇంటి వరకు సీసీరోడ్డు పనులు జరుగుతాయన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధి చేసుకోవడానికి ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి హైమద్ హుస్సేన్, తాజా మాజీ ఉపసర్పంచ్ ఈదన్న గారి సింహాచలం, వార్డు సభ్యులు కానుగుల కనకయ్య ఎండి షబీర్, పొట్టి స్వామి, మాజీ సర్పంచ్ జోగిని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బోర్రోల్ల స్వామితదితరులు పాల్గొన్నారు.

అంతర్ రాష్ట్ర దొంగ అరెస్ట్

రూ.30 వేల నగదు, మద్యం, దొంగతనానికి ఉపయోగించిన సామగ్రి స్వాధీనం

గతంలో తెలంగాణ, ఆంధ్రాలో పలు దొంగతనాలూ..

వివరాలు వెల్లడించిన త్రీటౌన్ సీఐ

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లో పలు దొంగతనాలకు పాల్పడి.. మూడ్రోజుల క్రితం పొన్నాల సమీపంలోని వైన్స్‌లో దొంగతనం చేసిన అంతరాష్ట్ర దొంగను సాంకేతిక పరిజ్ఞానంతో పోలీసులు అరెస్టు చేశారు. త్రీటౌన్ సీఐ విద్యాసాగర్ మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. పశ్చిమగోదావరి జిల్లా శాలిపేటకు చెందిన గుర్రం అఖిల్ (32) మూడ్రోజుల క్రితం పొన్నాల వైన్స్‌లో పైకప్పు విప్పి లోపలికి ప్రవేశించి రూ.30 వేల నగదు, కొన్ని మద్యం బాటిల్లు ఎత్తుకెళ్లాడు. ఈ మేరకు ఫిర్యాదుతో త్రీ టౌన్ పోలీసు బృందం, సెంట్రల్ క్రైమ్ సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరస్తుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడు గతంలో కూడా రాజమండ్రి, సికింద్రాబాద్ మేడ్చల్, బషీరాబాద్ ఏరియాల్లో పలు దొంగతనాలకు పాల్పడట్టు సీఐ తెలిపారు. చెడు వ్యసనాలకు బానిసై 2012 సంవత్సరం నుంచి పలు దొంగతనాలకు పాల్పడుతున్నాడన్నారు. ఇలాంటి దొంగతనాలు జరగకుండా గృహ యజమానులు, షాపు యజమానులు సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నేరస్థుడిని పట్టుకోవడానికి సహకరించిన త్రీ టౌన్ సిబ్బంది చంద్రయ్య, బాబు, శ్రీనివాస్, సెంట్రల్ క్రైమ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అంజయ్య, సిబ్బంది యాదగిరి, ప్రవీణ్, శివ, నగేష్‌లను సిఐ అభినందించారు.

బాల్య దశ నుంచి చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

లీగల్ సెల్ అథారిటీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

లీగల్ సర్వీస్ అథారిటీ డిస్టిక్ సెక్రెటరీ ఎస్ స్వాతి రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్



బాల్య దశ నుంచి చట్టాలపై అవగాహన పెంచుకోవాలని లీగల్ సర్వీస్ అథారిటీ డిస్టిక్ సెక్రెటరీ ఎస్ స్వాతి రెడ్డి అన్నారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండలం చింతమడక గ్రామంలో ఎంజెపి పాఠశాలలో లీగల్ అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ స్వాతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి ప్రతి పౌరులు న్యాయ చట్టాలు, బాలల హక్కుల పైన అవగాహన ఉండాలన్నారు. ప్రతి పౌరుని హక్కులు గురించి భారత రాజ్యాంగంలో పటిష్టమైన చట్టం చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు జీవితంలో సక్సెస్ కావాలంటే మీకు నచ్చిన రంగంలో నైపుణ్యత సాధించి, దానికోసం మీరు కష్టపడితేనే జీవితంలో స్థిరపడతారన్నారు. అనంతరం ఎస్సై అపూర్వ రెడ్డి మాట్లాడుతూ లీగల్ సర్వీస్‌లో ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందని, వెంటనే మహిళలు, బాలలు ఉచితంగా సలహా పొందవచ్చని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి లత, అడ్వకేట్ అరవింద్, సిబ్బంది శ్రీనివాస్, శ్రీకాంత్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పేదలు సన్నబియ్యం తినాలనేదే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-తొగుట



పేద వారు సన్నబియ్యం తినాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిందని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని కాన్గల్ గ్రామంలో సన్నబియ్యం పథకాన్ని మంగళవారం ప్రారంభిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇస్తూ.. ప్రతీ పేదవాడు సన్నబియ్యం తినాలనే ఉద్దేశంతో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిందన్నారు. అనంతరం కాన్గల్ గ్రామానికి చెందిన పిట్ల అనితకు రూ. 25 వేలు, మాదారం శ్రీశైలం రూ.60 వేలు, బ్రహ్మానంద రెడ్డి రూ.60 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్ఐ అశోక్ రాజ్, మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, మాజీ ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ కో ఆర్డనేటర్ చెరుకు విజయ్ (అమర్) ఉపాధ్యక్షులు బెజ్జనబోయిన అనిల్, సీనియర్ నాయకులు చిలివేరి రాంరెడ్డి, భూపాల్ రెడ్డి, పంది రాజు, పాత్కూల వెంకటేశం, మహిపాల్ రెడ్డి, సతయ్య, పోచయ్య, గంట రవీందర్, నిరంజ న్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు భాషిర్, ఇందరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సన్న బియ్యం చారిత్రాత్మకం

టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి


నవతెలంగాణ -నంగునూరు



రాష్ట్రంలోని పేదలందరికీ సుమారు 2.85 కోట్ల లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా అందిచడం చారిత్రాత్మకమని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి అన్నారు. మండల కేంద్రంలో సన్న మంగళవారం జరిగిన బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమం తెలుగు సంవత్సరం ఉగాది రోజున ప్రారంభించడం గొప్ప నిర్ణయమన్నారు. ఆహార భద్రతా కార్డులు కలిగిన వారికి ఇప్పటివరకు ఇస్తున్న దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారన్నారు. వేల కోట్ల రూపాయల సబ్సిడీ భరిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా ఇప్పటివరకు పంపిణీ చేస్తున్న బియ్యంలో 85 శాతానికి పైగా దుర్వినియోగం అవుతున్నట్లు ప్రభుత్వం గుర్తించిందన్నారు.దొడ్డు బియ్యాన్ని తినేందుకు ఇష్టపడని పేద, మధ్య తరగతి వర్గాలు పెద్ద సంఖ్యలో రేషన్ దుకాణాల నుంచి తీసుకున్న బియ్యాన్ని ఆ సమీపంలోనే దళారులకు కిలో రూ.10 నుంచి 13 రూపాయలకు విక్రయించడం, లేదంటే డీలర్ల నుంచి అసలు బియ్యం తీసుకోకుండా అతను ఇచ్చిన మొత్తం తీసుకుని వెళ్లడం జరిగిందన్నారు.ఈ నేపథ్యంలోనే దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం పంపిణీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తప్పెట శంకర్, బ్లాక్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య, ముస్త్యాల యాదగిరి, చెలికాని యాదగిరి, రాగుల కృష్ణ, రాగుల కనకయ్య, తిప్పని రాజేశ్,మోతెకాని కనకయ్య,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల అరెస్టు హేయనీయం

నవతెలంగాణ-అక్కన్నపేట



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో విద్యార్థి సంఘాల ఆందోళన నేపథ్యంలో ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా నాయకుడు గుగులోతు రాజు నాయక్‌ను అక్కన్నపేటలో పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకు న్నారు. విద్యార్థుల సమస్యలు ప్రభుత్వానికి వినిపిస్తామంటే ఉద్యమకారులను ప్రభుత్వం ముందస్తు అరెస్ట్ చేయడం మంచిది కాదని ఈ సందర్భంగా రాజ్ నాయక్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నియంతలాగా వ్యవహరిస్తూ.. నిర్బంధాన్ని ప్రయో గిస్తూ అక్రమ అరెస్టులు చేస్తే ఊరుకునేది లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ తీరును మార్చుకోవాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ఇచ్చే ప్రసక్తే లేదన్నారు. ప్రజా పాలన కాదు విద్యా వ్యతిరేక ప్రజావ్యతిరేక పాలన అని ధ్వజమెత్తారు. గతంలో విద్యార్థులతో, నిరుద్యోగులతో పెట్టుకున్న కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో కనుమరుగై పోయాడని, రేవంత్‌రెడ్డి యొక్క నియంతన పాలన కూడా ఎక్కువ రోజులు సాగదన్నారు.

పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్



పేద ప్రజల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజలు హరికృష్ణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని మంగళవారం సిద్దిపేటరూరల్ మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. పలువురికి సన్న బియ్యం పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందుతున్నాయన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు నాణ్యమైన భోజనం అందిం చాలని ఉద్దేశంతో ఉచిత సన్న బియ్యం పథకం ప్రారంభించారని అన్నా రు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ మండల శాఖ నాయకులు గరిపల్లి రాములు, గ్రామ శాఖ అధ్యక్షులు పుల్లూరు కనకయ్య, డిప్యూటీ తహసిల్దార్ రాజేశం, ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి, అంజిరెడ్డి, మల్లేశం, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం

నవతెలంగాణ-సిద్దిపేట



నిరుపేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షులు ఆత్తు ఇమామ్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి తనుజలు అన్నారు. మంగళవారం పట్టణంలో 10,14, 34, 43, వార్డులలో రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఉపాధ్యక్షులు వంగరి నాగరాజు, బొమ్మల యాదగిరి, మహిళా జిల్లా అధ్యక్షురాలు ముద్దాం లక్ష్మి, కౌన్సిలర్ ఆలకుంట మహేందర్, ప్యాయ్యావుల ఎల్లం పూర్ణిమ, బుచ్చిరెడ్డి, కలిముద్దీన్, మార్క సతీష్ గౌడ్, గయాజుద్దీన్, వహాబ్, అజ్మత్, మజార్ మలిక్, సలీం, చెంది శీను, అరవింద్, రాకేష్, రాజిరెడ్డి, సన్న రజిని, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం నెరవేరింది

పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం నేటితో నెరవేరిందని కాంగ్రెస్ రాష్ట్ర మైనారిటీ నాయకులు వహీద్ ఖాన్ అన్నారు. మంగళవారం మూరషీద్ గడ్డ, ఖాదర్ పురలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ నాయకులు ముస్తాక్ మున్నా, యూత్ కాంగ్రెస్ నాయకులు బబ్బు, షబాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆరవ వార్డులో...

ఆరో వార్డులో సన్న బియ్యం పంపిణీ కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చరిత్రలో లిఖించదగ్గ రోజని, పేద ప్రజలకు ఉచితంగా సన్నబియ్యం శ్రీమంతులకే కాదు, పేద ప్రజలు సన్న బియ్యం తినాలని ప్రభుత్వం పంపిణీ చేస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ తొడగల రజిని, సన, తలపల్లి నారాయణ, శోభలు పాల్గొన్నారు.

37వ వార్డులో...

సన్న బియ్యం అన్నంతో పేద ప్రజల ఇళ్లల్లో ప్రతిరోజు పండగ రోజులు చేసుకోవాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ చేపట్టారని 37వ వార్డ్ కౌన్సిలర్ సాకి బాల్ లక్ష్మి ఆనంద్ అన్నారు. పేదల జీవితాలతో వెలుగు నింపడం ఒక్క కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు సాకి శ్రీనివాస్, బయ్యారం యాదగిరి, తండ నవీన్, మంధాల దాసు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులను ఖండించండి

హెచ్‌సీయూ భూములను కాపాడండి

సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో

నవతెలంగాణ-చేర్యాల



సీపీఐ(ఎం)మండల, పట్టణ కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేయడం సరికాదని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తూ యూనివర్సిటీ భూములను విక్రయించడం దుర్మార్గమని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో అన్నారు. భూముల విక్రయాన్ని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమాలు చేపట్టడంతో.. తమను ముందస్తు అరెస్టులు చేయడం సరికాదని మండిపడ్డారు. రాష్ట్ర అధికార కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పును సీఎం రేవంత్ రెడ్డి తెలుసుకొని.. యూనివర్సిటీ భూములను అమ్మేసే కార్యక్రమాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అరెస్టులు, నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని యూనివర్సిటీ భూములను అమ్ముకునే చర్యను మానుకోవాలన్నారు. ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో విద్యార్థి, ప్రజాసంఘాలను, వామపక్ష పార్టీలను కలుపుకొని రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. యావత్ ప్రజలు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలను నిరసించాలని, యూనివర్సిటీ భూముల పరిరక్షణ పోరాటాల్లో స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అరెస్టు అయిన వారిలో వెంకట మావో తోపాటు పార్టీ చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు, కార్యకర్తలు పోలోజు శ్రీహరి, ముస్త్యాల ప్రభాకర్, బోయిని మల్లేశం, రేపాక కుమార్ తదితరులున్నారు.

అంబేద్కర్ విగ్రహ తొలగింపు ఆలోచన విరమించుకోవాలి

నవతెలంగాణ -నంగునూరు



ముండ్రాయి గ్రామంలో రోడ్డుకు అడ్డుగా ఉన్నదని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహన్ని తొలగించాలని కొందరు ప్రయత్నాలు చేస్తున్నా రని.. అలాంటి ఆలోచనలు వెంటనే విరమించుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అవిలయ్య, షెడ్యూల్ కులాల వెల్ఫేర్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ సందీప్ కుమార్, మరియన్నలు హెచ్చరించారు. నంగునూరు మండలంలోని ముండ్రాయిలో ఈ మేరకు మంగళవారం నిరసన వ్యక్తం చేస్తూ అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూల మాలలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ముండ్రాయి గ్రామంలో 5 గ్రామాలకు సంబంధించిన చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం గత 16 ఏండ్ల క్రితం వేలాది ప్రజల మధ్యన ఆవిష్కరించారన్నారు. ఇక్కడ అంబేద్కర్ విగ్రహంతో ఎలాంటి ఇబ్బందులు లేవని, కొందరు అగ్రకులాల వారు విగ్రహాన్ని తొలగించాలని ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. సిద్దిపేట-హన్మకొండ రహదారి విస్తరణలో భాగంగా విగ్రహాన్ని తీసివేయాలని ప్రయత్నాలు జరుగుతు న్నాయన్నారు. విగ్రహం ఉన్నప్పటికీ రోడ్డుపై అన్ని రకాల వాహనాలు వెలుతున్నాయని రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేదన్నారు. డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించకుండా అక్కడే ఉంచి చుట్టు సర్కిల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన స్థానిక శాసన సభ్యులు హరీశ్‌రావుకు, ప్రజాప్రతినిధులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించకుండా చూసుకొవాల్సిన పూర్తి బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కందికట్ల రాజు, నాయకులు సంజీవ్, దేవులపల్లి బాలరాజు, ఆరెపల్లి కనకయ్య, రమేశ్, రాంబాబు పాల్గొన్నారు.

హెచ్‌సీయూ భూముల వేలం వెంటనే నిలిపివేయాలి

నవతెలంగాణ-కోహెడ



హైద్రాబాద్‌లోని కేంద్రీయ విశ్వవిద్యాలయ హెచ్‌సీయూకు చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వేలం వేసే విధానాన్ని వెంటనే నిలిపివేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చిట్యాల శేఖర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. భూమిని చదును చెసేం దుకు వచ్చిన జెసీబీలను విద్యార్థులు అడ్డుకుంటే పోలీసులు అరెస్ట్ చేయడం దారుణమన్నారు. ప్రభుత్వం స్వార్థపూరితమైన రాజకీయాల కోసం విద్యార్థుల జీవితాలను పాడుచేయవ ద్దన్నారు. హెచ్‌సీయూ భూములను వేలం వేయడం ఎవరికి ప్రయోజనం కలుగుతుందన్నారు. విద్యార్థులపై లాఠీలతో దాడి చేయడం దురుణమని ఇలాగే కొనసాగితే విద్యార్థి ఉద్యమాలు తప్పవన్నారు.

పేదోడి కడుపు నింపడమే సర్కార్ లక్ష్యం



నవతెలంగాణ-జగదేవపూర్

పేదవాడి కడుపు నింపడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ పని చేస్తున్నదని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ వంటేరు నరేందర్ రెడ్డి అన్నారు. జగదేవపూర్ పట్టణ కేంద్రంలో గల రేషన్‌షాప్‌లో సన్న బియ్యం పంపిణీని మంగళవారం ప్రారంభించారు. పార్టీ మండలాధ్యక్షులు కేసిరెడ్డి రవీందర్ రెడ్డి, మండల తహశీల్దార్ రఘువీరారెడ్డితో కలిసి ముఖ్య అతిధిగా హాజరై ఈ కారక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సన్న బియ్యం పథకం దేశంలోనే చారిత్రక నిర్ణయమన్నారు. ఇచ్చిన హామీ మేరకు సన్న బియ్యాన్ని పేదలకు అందజేస్తున్న సర్కార్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భాస్కర్ రెడ్డి, నర్సింహ రెడ్డి,కొంపల్లి కరుణాకర్,అజీజ్,రేషన్ డీలర్ల సంఘము అధ్యక్షులు చెక్కల రమేష్,కార్యదర్శి అన్నపూర్ణ నర్సింలు, లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి,మునీర్,పరమేష్, మండల డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.


నవతెలంగాణ-దౌల్తాబాద్



దౌల్తాబాద్ మండల పరిధిలోని సూరంపల్లి గ్రామం లో పంపిణీ కార్యక్రమంలో పాల్గొని రేషన్ కార్డ్ దారులకు సన్న బియ్యం అందజేశారు మండల పార్టీ అధ్యక్షుడు పడాల రాములు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని అన్నారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని,తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు 20 లక్షల మందిని రేషన్ కార్డులలో పేర్లు చేర్పించడం జరిగిందన్నారు.సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకమని,చరిత్రలో నిలిచిపోయే పథకమని అన్నారు. మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బండారు లాలు, పడాల మల్లేశం, మల్లారెడ్డి, సంపత్ రెడ్డి, బుర్రోళ్ళ స్వామితో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

16వ వార్డులో బియ్యం పంపిణీ

నవతెలంగాణ-సిద్దిపేట



16వ వార్డులో సన్న బియ్యంను సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు పంపిణీని ప్రారంభించినట్లు ఎన్ ఎస్ యు ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు, వార్డ్ ఇంచార్జ్ అజ్మత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడు సన్న బియ్యం తినాలని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోషి, ఎన్ ఎస్ యు ఐ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకులు దుర్గాప్రసాద్, సుజాత తదితరులు పాల్గొన్నారు.